Registered No. 1118

దినపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

315340

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 29-12-41 సోమవారము MADRAS, MONDAY DECEMBER 29, 1941 ★ No 267

WANTED

WANTED 30 PAID AGENTS throughout Warangal on Rs. 30/- per mensem under our Branch Manager Mr. K Kasinadhan, Forest Contractor, Residing at Matwada, Warangal. Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

"పల్నాటి పౌరుషము"
(సాటిలేని 10 అ.) అశోకవనము; రామదాసు; కురవంజి (కావ్య) బర్కోర్టుటి 10 అ. పాపులలో! హృదయమూచు వాసుకలు. జాగ్రత్త దచ్చువేయింపుడు మీఫోటోలేర్చి (పంగ నుమముల రామచంద్రరావు, గ్రామసేవకుడు, గుంటూరు.)

ముచ్చటైన 3 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
24-12-41 బుధవారం
మొదలు
ప్రతిభావారి అపూర్వ విచిత్రసృష్టి
పార్వతీ కళ్యాణము
తెలుగు టాకీ
కాంతమూరి, జి. రాధాకృష్ణయ్యగారు, జి. శేషాచలంగారు, మిస్. వెంకటగిరి
ఇందులో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడ తెలుగులో ప్రదర్శించబడును.

అనేక మర్మములు
అనుభవయోగములు గల
యూనాని సంభోగ రత్నావళి
(తెలుగు)

1 ధాతుపుష్టి	13 స్త్రీసంభోగం
2 శుక్లనష్టము	14 అనుభవయోగములు
3 కారణములు	15 ప్రమేహము
4 ఇంద్రియ శుద్ధి	16 కస్తూరిలేహ్యము
5 రతిసమయము	17 నీరధికము
6 రతిసుఖము	18 నీరబద్ధకము
7 ధాతువృద్ధి లేహ్యాలు	19 మధుమేహము
8 ,, చూర్ణములు	20 అనుభవ చికిత్సలు
9 మాత్రలు	21 పిండోత్పత్తి
10 అంగస్థలహీనం	22 సంతానము కలుగుట
11 కారణములు	23 సంతానము లేకుండుట
12 పెరుతలు	

గవర్నమెంటువారి రాజముద్రలు గలదీ గ్రంథం ఇంట యుండతగినది. 100 పేజీలు 1-0-0 పోస్టు ఖర్చు రు 0-7-0.
రాజవైద్య H. M. కమాలుద్దీన్, కోళ్వేటినగరం (చిత్తూరుజిల్లా.)

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.
ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధుల కరిగి॥ రు. 2-8-0
వ్రదరామృతము: స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
రత్నసుధ: చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
దివ్యసుధ: గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
సర్వసుధ: ముష్టిమైథునము, నరముల బలహీనతకు 60 మా॥ రు. 10-0-0
సర్వామృతము: పాండువు, మధుమేహము మొ॥ వానికి 60 మా॥ రు. 4-0-0
సుధానిధి: దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మాత్రలు రు. 4-0-0
ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితము.

మదనకామేశ్వరలేహ్యం
A WONDER MADAN KAMESWAR LEHYAM P. C. A & CO. PERIDEPI
మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

Registered No. 1118



ఆరోగ్యము
ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక విషనివారకమైనదియు, క్రిమి సంహారి దైనదియుఅగు సబ్బును కోరుడు. పసిపిల్లల చర్మముపై తలచు పొట్టుకలుచు బాధను గల్గించుచుండును. మార్గోసబ్బు సరుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక సుతిమెత్తని చర్మమునకు అవసరపర బాధ కలుగకుండా తోడ్పడును.
నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి కయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.
పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్
M. 1

1942 "డోవర్" బ్రిటిష్ రేడియోలు



5 వాల్వులు. 3 బ్యాండ్సు 16 మొదలు 550 మీటర్లవరకు ఏసి-డిసి-6 వోల్టు-బ్యాటరీతో పని చేయును.
ఏజంట్లు కావలెను:—
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:— జే ఓ ఘోష్ కంపెనీ,
1/8 బ్రాడ్వే, మద్రాసు.

భీమాచేసికొని దేశసంపదను పెంపొందించుడు
ప్రతివ్యక్తియొక్క ఆర్థిక స్వాతంత్ర్యమే, జాతి ఆర్థిక బలప్రమాణము.
ప్రస్తుత ప్రపంచ సంక్షోభములో ఇన్సూరెన్సు పాలసీ హోల్డర్లందరు వారివారి ఇన్సూరెన్సురక్షణలను సరిచూచుకొని, అనూహ్యమైన భవిష్యత్తునకు అవి ఎంత రక్షణీయముగా నున్నవియు తెలుసుకొనవలెను.
తమరక్షణకై ఇంకను ముందుగా జాగ్రత్తపడని వ్యక్తులు, ఆలస్యము లేకుండ తగిన కట్టుదిట్టము చేసికొని దేశసౌభాగ్యమునకు తోడ్పడుడు.

★

స్థాపితము : 1906.

నేషనల్ ఇన్సూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
ప్రధాన కార్యాలయం: కలకత్తా.
బ్రాంచి ఆఫీసు:
"నేషనల్ ఇన్సూరెన్స్ భవనము"
862, సైదాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
సబ్ ఆఫీసులు: 171, న్యూ స్ట్రీట్, మధుర.
5, కంపెగౌడ రోడ్డు, బెంగుళూరు.

సలహా తీసికొని క్షేమ గ్రామాదుడు!

60,000 రూపాయల సొమ్ములను పంచివెడుతున్నాము.

నిజానికి ప్రపంచంలో ఎనిమిదవ అద్భుతి మనదగినది మేము చేసిన "అమెరికా క్రొత్తి బంగారం" ఇది భారతవర్షంలోని మూలలలో ప్రసిద్ధి కెక్కిపోయింది. కాబట్టి ఇది ఇట్టిదని తెలుపవలసిన అవసరంలేదు. సమాచార పత్రాలే కాదు, లోకులే గాదు. ఇంటింటా అందరు ఒక్కటై దీన్ని పొగడుతున్నారు ఈ రాసాయనిక సువర్ణంయొక్క రంగు ఎల్లప్పుడూ క్రొత్తగానే వుంటుంది దీనితో సమస్త రకాల, సుందరమైన, మిసుల నాజూకైన ఆభరణాలను చేయించుకొనవచ్చును.
ఈ అమెరికను క్రొత్తబంగారాన్ని ఎక్కువ వ్యాప్తిలోకి తేవడానికిగాను ఒక పాపిలీ సెట్టును పంపడానికి నిశ్చయించాం ఈ సెట్టులో 6 తులాల అసలైన అమెరికా క్రొత్తబంగారం, ఒకగాజులజత, రెండు బొంబాయి, ఫ్యాషను వుంగరాలు, ఒక స్టడ్ జత, ఒక తమ్మంట్ల జత వుంటాయి. 1 (2-146.)
AMERICAN NEW GOLD WORKS
Post Box No. 54. (A. Pt. M.) Amritsar.

టామ్కో సేల్స్ డిపార్టుమెంటు, 19-ఎ, పనియర్ వీధి, మదరాసు.
టాటాల ఆయిల్ మిల్స్ కంపెనీ తాపీపుడం & బొంబాయి.
F. S. 1951

వాడుడు ——> డక్కన్ హెయిర్ ఆయిల్
నేను ఆరు సం॥ పైగా, డెక్కన్ హెయిర్ ఆయిల్ నే వాడితిని. ఇంకొకటి వాడను. అది చలవచేసి, నేదదీర్చునట్టి శ్రేష్ఠమైన తలనూనె. కురులను వృద్ధిచేసి, చుండును పోగొట్టును. అది పరిశుభ్రమైనది. ఇంపుగా నుండును. అందరు ప్రోత్సహింపదగిన మంచి స్వదేశ పరిశ్రమ.
(సం.) యం. మొహమ్మద్. మొహసిన్,
(బి. ఎ., బి. టి., డి. యస్. యం.)
హెడ్మాస్టర్: గవర్నమెంటు హైస్కూలు, చేరా (పంజాబ్.)
మీడీలరులను అడుగుడు.
ఈకంపెనీవారు 3 సీసాలకన్న తక్కువ ఆర్డరునుపంపరు.
4 ఔ॥ సీసా వెల రు 0-14-0 ప్యాకింగు పోస్టేజి అధికం.
THE DECCAN HAIR OIL Co.,
HYDERABAD (Deccan)
మద్రాసులో కూడ దొరకును.

కావలెను
ఆంధ్రదేశమంతటా మంచి అభివృద్ధిలోనున్న లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీకి అన్నిజిల్లాలలోను మంచి పలుకుబడిగల యేజెంట్లు కావలయును.
వివరములకు:—కె. వి. సుబ్బయ్య, చీఫ్ యేజెంటు,
ది ట్రస్టు ఆఫ్ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
యస్. బి. మునిసిపలు మార్కెట్టు, బెజవాడ.

మీ అభిమాన తారలగు
దేవికారాణి, అశోక్ కుమార్, నటించిన
బాంబే టాకీస్ వారి అజన్
చూడుడు.
స్టార్ ప్రతిరోజు 3 ఆటలు
3-15; 6-15; 9-30 Kollకు

కామాగ్నిరసాయనం
మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలంచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును కలిగించును. వీసా 1-8 రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు వుచితము.
పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి.

ప్రకటన

ఈమధ్య అమ్మకమునకు పత్రికలందు ప్రకటింపబడిన మెషీన్లు పూర్తిగ నేనలానివేసినాను. క్రష్టర్లు, ఇంజనులు, పంపులు, డ్రిల్లింగు మెషీన్లు, రైలుబద్దెలు, కళాయిరేకులు, పాట్టింగులు వగైరా కావలసినవారు నాకు వ్రాయవచ్చును.
అద్దేపల్లి లక్ష్మణస్వామి, రాజమండ్రి.

నోటీసు

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో
S. C. 354/41.
వాది:—పొట్నూరు ఆదినారాయణ.
ప్రతివాదులు:—బెవరదాలోడు వగయిరాలు.
1 ప్రతివాది బెవరదాలోడు అనువారికి
ఈకోర్టులో యీనెంబరు దావా ప్లయింటుప్రకారం రు 49—6—0 లు రాబట్టే నిమిత్తం మీ వగయిరాలుపైని వాది దావా తెచ్చియున్నాడు. గనుక నీ కేమైనా ఆక్షేపణ వున్నయెడల తే 3-1-1942 దీ వుదయం 11 గంటలకు యీకోర్టులో హాజరై ఆక్షేపణ తెలియచేసుకోవలెను. లేనియెడల తీర్పు యివ్వబడునని తెలుసుకోవలెను.
బి. వెంకటరమణయ్యచెట్టి,
వాదితరపు వకీలు.

సంఖ్యాశాస్త్రము

తెలుగు న్యూమరాలజీ. వెల రూ 1-0-0. పోస్టేజి ప్రత్యేకము. జనవరినెలలో ఒక రూపాయిపంపువారికి ఒకకాపీ పంపబడును.
పాపులర్ హోం ఇండస్ట్రీస్, తెనాలి.

అర్షరసాయనశాల, ముత్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయము

కుష్టు, బొల్లి వగైరా

మేహ కుష్ఠులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి గల చికిత్స. క్యాటలాగు ఉచితము.
వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

MENSO
మెన్‌సో ఎంతకాలమునుండి బహిష్టకాబండినకునరే, దర్శనరచును. రు 2. లిబర్టీ-నుబదాయకమైన కంతోనిక్ హామ. రూ 2.
Dr. C. Bhattacharjee H.M.D.
40 యేండ్ల అనుభవము
120, Ashutosh Mukherjee Road, Calcutta. Phone—South—2467.

అమ్మకము

స్కోడా 1939 కలూక్ 10-4
16000 మైళ్లు నడచినది, బాగా పనిచేయుచున్నది, అమ్మబడును. వివరములకు జాబ్సు నెం 2/94 C/o ఆంధ్రపత్రికకు వ్రాయగలరు.

టెండరులు

విశాఖపట్నం మ్యునిసిపాలిటీ
ఆయుర్వేద మందుల టెండరునోటీసు
మునిసిపల్ ఆయుర్వేద డిస్పెన్సరీకి కావలసిన (సుమారు రూ 700-0-0 లు ఖరీదుగల) మందులు, వగైరా, సప్లయికొరకు, మ్యూనిసిపల్ కమీషనరుకు తే 19-1-1942 ది సా॥ 5 గంటల వరకు టెండర్లు దాఖలుచేసికొనవచ్చును. టెండరుఫారము నోటీసు, ఒక రూపాయి ఫీజు చెల్లించినమీద పంపబడును.
మ్యూనిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం. } కె. వెంకటాద్రి, కమీషనరు.

గుంటూరు జిల్లాబోర్డు ఆయుర్వేద
ఔషధముల కేంద్రవిలయమునకు 1942-43-వ సంవత్సరమునకు కావలసిన ఆయుర్వేద మూలికలు (ఎండుని, పచ్చిని) వగైరా, సప్లయిచేయుటకు, సీల్డు టెండర్లు 1942-వ సం॥రము జనవరి 10 వ తేది శనివారము సాయంత్రం 2 గంటలకు, గుంటూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారిచేగాని, వారిచేత నియమింపబడినవారిచేతగాని, గుంటూరులో జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును.
కావలసిన మూలికల జాబితాలు, మరియు, టెండరుపత్రములవగైరా, కోరినవారికి పంపబడును.
ది. 26-12-1941 } కల్లూరి చంద్రమౌళి ప్రెసిడెంటు
గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసు.

పాలకొల్లు మునిసిపాలిటీ
మార్కెట్టురోడ్డు జంక్షనునుండి బ్రాడీపేట రెండవపీధివరకు యన్నవర్రాపురం కాలువరోడ్డు 5 ఫర్లాంగుల పొడవున సిమ్మెంటు కాంక్రీటుచేయుటకు సీలుచేసిన టెండర్లు ది 15-1-1942 తేదీ సాయంత్రము 5 గంటలలోపుగా కమీషనరుగారిచే దాఖలు చేసికొనబడును. ఎస్టిమేటు మొత్తం రు. 26,000 టెండరు డిపాజిట్టు రు 600 లు మునిసిపల్ ట్రెజరీలో జమకట్టవలెను. టెండరు పరతులప్రకారం సిమ్మెంటు డిపార్టుమెంటుద్వారా సప్లయి చేయబడవచ్చును. దాఖలుకాబడిన టెండర్లు యీనెల ది 15-1-42 వ తేదీ సాయంత్రం గాని, మరుచటిరోజునగాని కౌన్సిలువారిచే తెరవబడును. టెండరుదారులు ఆ సమయమున హాజరుకావచ్చును. టెండరునోటీసులు, స్పెసిఫికేషనులు వగైరాలు మునిసిపల్ ట్రెజరీలో అయిదురూపాయిలు జమకట్టినమీదట సప్లయిచేయబడును. ఈ ఎస్టిమేటుతాలూకు ప్లానులు, కాంట్రాక్టుఫారములు ఆఫీసు పనిచేయుకాలములో పి. డబ్లియు. సూపరింటెండెంటుగారి ఆఫీసులో 2 గంటలనుండి 5 గంటలవరకు చూచుకొనవచ్చును.
మునిసిపల్ ఆఫీసు పాలకొల్లు, ది 26-12-41. } టి. సత్యనారాయణ కమీషనరు ఇంచార్జి.

బిడ్డ ఆనందంగా ఉండునట్లు చూడండి!
గ్రైప్ సిరప్

ఇవ్వండి.
ట్రేడ్ మార్కు
బిడ్డలకు ఉత్తమమయిన ఔషధము
ఆహార దోషములను, ఈడ్పు నొప్పులను, పండ్లు మొలుచునప్పుడు కలుగు అనారోగ్యమును సరిపరచును.
బహు రుచికరము; మత్తు కలిగించదు; నిరపాయకరము, గుణము నిచ్చునది.
తయారుచేసినవారు:
గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబొరేటరీ, మల్లేశ్వరం, బెంగుళూరు.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ ఏజంట్లు:
బెస్టు అండ్ కో., లిమిటెడ్,
పోస్టుబాక్సు నెం. 63, మద్రాసు.

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ పుష్యశు ద్వాదశి
1941సం॥డిసెంబరు 30 మంగళవార

మం॥ ద్వా ప 2 27 కృ సా 4-41 వర్జ్యం లేదు.
శు॥ త్రయో డిసెంబరు31బుధవారం
బు॥ త్ర సా 4-40 రో సా 5 54 వర్జ్యం ప 10-1 మొ 2.47 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ డిసెంబరు 29-వ తేది
సోమవారము

ఆంధ్రనాటక కళాపరిషత్తు

నిండుపేరోలగంలో నిన్నటిరోజు పదకొండవ ఆంధ్రనాటక కళాపరిషత్సభ చెన్నపట్టణంలో ప్రారంభమైంది. ఆంధ్రనాటక రంగంమీద అద్వితీయమైనస్థానం గడించుకున్న నటశేఖరుడు శ్రీ డి. వి. సుబ్బారావుగారు సభ కధ్యక్షత వహించారు. ఇదివరలో జరిగిన పదివార్షిక సభలకూ అధ్యక్షుడీతానధిష్ఠించిన వారిలో పండితులూ, కవులూ, నటులూ, నాట్యకళా పోషకులూ అన్నితెగలవారూ వున్నారు. ఏనా, నాటకకళనే ఇహ, పర సాధనంగా నమ్మి, తదేకచిత్తంతో అహరహమూ నాట్యకళాసాధన చేసే శ్రీ డి. వి. సుబ్బారావుగారి వంటి నటశేఖరుడీయేడు పరిషత్తుపగ్గాలు చేపట్టిసారథ్యం వహించడం పరిషత్తు చేసుకున్న సుకృతమే అని చెప్పవచ్చు. ఇంతవరకూ ఉత్సాహప్రధానంగా నడిచిన పరిషత్తు ఇకనించీ శ్రీ సుబ్బారావుగారి అధ్వర్యం కింద కేవలం ఉత్సాహమీకాకుండా కార్యపరత్వంకూడా ప్రదర్శిస్తుందని ఆశిస్తున్నాం

నాట్యకళనే జీవనంగా జేసుకున్నవారవటంచేత శ్రీ సుబ్బారావుగారు తమ ఉపన్యాసంలో నటుల కష్టసుఖాలనూ, నాటకసంఘాల యొక్క సాధకబాధకాలనూ స్వానుభవంతో నివేదించటమేకాక, ఆంధ్రనాటకరంగం ఉద్ధరింపబడటానికి కొన్ని అమూల్యమైన సూచనలుకూడా చేశారు. ఈసూచనలు చాలావరకు సర్వజనాదరణీయాలనటానికి సందేహంలేదు. 'నటుడు ఉపదేశకుడుగానూ, నాటకరంగం శిక్షణాలయంగానూ, నాటకం నవ్య సందేశం ప్రసాదించేదిగానూ వుండాలంటే, మననాయకుల కరుణాకటాక్షాలు నేటికైనా మనసాహిత్యంమీదనూ, కళలమీదనూ ప్రసరించాలి" అని అధ్యక్షు డన్నమాటలలో అతిశయోక్తి లేదు. ఆధునిక జీవితరంగంలో కళలకు గల మహోన్నతస్థానాన్నివ్వతంత్రులగు పశ్చిమ దేశాలవారంతా గుర్తించారు. ఎటువంటి దేశోద్ధరణ కార్యక్రమానికైనా నాటకం, సినిమా, రేడియో మొదలయిన కళా, విజ్ఞానసాధనాలను వినియోగించుకోవలసిన అవసరం ఎంతోవున్నది. ప్రస్తుతం కళలను క్రీగంటనైనా చూడని నాయకులు మనలో ఎందరో వున్నారు కళావిముఖులయిన ఇట్టి నాయకుల మనఃప్రవృత్తివల్లనే ప్రభుత్వంకూడా మన కళలపట్ల నవతిత్లిప్రేమనే ప్రదర్శిస్తూంది. మననాయకుల కీ సంకుచితదృష్టి మారవలెననీ, ఈ మారు ప్రజాప్రభుత్వ స్థాపనానంతరం మన కళలకు యథోచితమైన ఆదరణ జరుగుతుందనీ మేం ఆశిస్తున్నాం.

నటులన్నా, నాటకాలన్నా పూర్వం మనసంఘంలో వుండే హేయభావం ఇప్పుడు నశించడానంతోపించ వలసిన విషయమే. సంస్కారులూ, సద్వర్తనులూ, విద్యాధికులైనవారు ఈకళను చేపట్టడమే ఇందుకు ముఖ్య కారణం. కళను వృత్తిగా పెట్టుకోడం అనుచితం ఎంతమాత్రం కాదు. పైగా, వృత్తినటులవల్లనే ఈకళ వైకిరాగలుగుతుందని కూడా చెప్పవచ్చు. ఐతే, ఈనటులకూ వారు ఆరాధించే కళకూ దేశంలో గౌరవాదరణలు కలగాలి అంటే నటులు ముందు తమ్ము తాము గౌరవించుకోవాలి; తమ కళలమీద గౌరవం, లక్ష్యం వృద్ధి చేసుకోవాలి.

ఏకారణంవల్లనైతేనేం, ప్రస్తుతం ఆంధ్రదేశంలో నాటకకళ ఎదుగూ, బొదుగూ లేకుండా వుందని అంగీకరించడంలో తప్పు లేదు. వెనకటికంటే ఒకవేళ గుణంలో అభివృద్ధి కనుపిస్తున్నదని అన్నప్పటికీ, పరిమాణంలోనైనా క్షీణించిందని అంగీకరించి తీరాలి. ఇందుకు ప్రధాన కారణాలు మనకళ కాలంతోబాటు సహజమైన పరిణామానికి లోనుగాక పోవటమూ, ప్రజల నిత్యజీవితానికి దూరం అవటమూ. నాటకరచనలో గాని, రంగస్థలనిర్మాణంలో గాని, నటుల వేషభాషాభినయాల్లో గాని నూతనత్వం లేకుండా పోయినప్పుడు కళ నిర్జీవమేగాని సజీవం ఎలా అవుతుంది? చైతన్యరహితమైన అలాంటి కళ నశించడం ప్రకృతి ధర్మమే. తిరిగీ మృతప్రాయమైన మన నాటక కళకు ప్రాణంపోసి, చైతన్యం కలిగేట్టుగా చేయాలంటే రచనలోనూ, శిల్పంలోనూ, ప్రయోగంలోనూ దేశకాలానుసారంగా నూతనవిధానాలు అవలంబించాలి. వాస్తవికవాదమూ, ఆదర్శకవాదమూ, సంజ్ఞావాదమూ ఏది అనుసరణీయమని మేం చర్చించబోవటంలేదు. 'నాటకంలో సంగీతం కూడునా కూడదా' అన్న విచారణకూడా మాకు అవసరంలేదు. ఎన్నిరకాలనాటకాలకైనా, ఎలాంటి ఎక్స్‌పెరిమెంట్లకైనా, ఎంతటి వైవిధ్యానికైనా ఈకళలో అవకాశం లేకపోలేదు. కావలసిందల్లా సమయోచిత సంస్కరణమూ, జీవితంతో సన్నిహితత్వమూ.

నాటకంలో భాష గ్రాంథికమే వుండాలి అన్నవాదంతో మేము ఏకీభవింపజాలము. గ్రాంథికం అనండి, వ్యావహారికం అనండి నాటకభాష పాత్రోచితంగా మాత్రం వుండాలి అని మా అభిప్రాయం. ఆంధ్రదేశానికి ఆదర్శనాటకరంగం అంటూ ఏర్పడాలనీ, ప్రభుత్వం నాట్యకళాశాలను నిర్వహించాలనీ, పురపాలకసంస్థలు నాటకశాలలను నిర్మించాలనీ అధ్యక్షులవారి అభిప్రాయాలను మేం గట్టిగా బలపరుస్తున్నాము.

నిర్మాణ కార్యక్రమానుష్ఠానమే భారతస్త్రీధర్మం

అ. భా. మహిళాసభకు మహాత్ముని సందేశము

మహాసభాసమావేశం

(మా ప్రత్యేకవిలేఖరి)

కాకినాడ, డిశంబరు 29:— అ. భా. మహిళాసభ 16 వ సమావేశము నేడు సాయంకాలము 4 గంటలకు టౌనుహాలులో శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అధ్యక్షతను సమావేశమయ్యెను.

ఊర్మిళ మెహతాగారు గత వత్సర నివేదికను సమర్పింపగా సభను రంగీకరించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షురాలు పిఠాపురం యువరాణిగారు ప్రతినిధులకు స్వాగత మొసంగిన పిదప అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ హర్షధ్వనులు చెలరేగ ఉపన్యసించిరి. ఈ ఉదయం యిక్కడికివచ్చిన శ్రీటి ప్రకాశం పంతులుగారు సభలో నుపన్యసించిరి.

ఊరేగింపు

అధ్యక్షురాలు విజయలక్ష్మీపండిటుగారిని, ముఖ్యులను ప్రతినిధులను మేళతాళములతో మెయిరోడ్డు మీదుగా టౌనుహాలుకు ఊరేగింపుతో తీసుకొనిపోయిరి. టౌనుహాలు వద్ద అధ్యక్షురాలుగానున్నకొనబడిన విజయలక్ష్మీపండిట్ గారిని, గత వత్సరాధ్యక్షులగు రామేశ్వరీ నెహ్రూగారిని, ఆహ్వాన సంఘాధ్యక్షురాలగు పిఠాపురం యువరాణీగారును కార్యదర్శిని బి. కామేశ్వరమ్మగారును అభ్యుదాత్త మొసంగి సత్కరించిరి.

సందేశములు

మహాసభలో వార్షికనివేదికను ప్రకటించుటకు ముందు కార్యదర్శిని సభాధిపతియవును గోరుచు వచ్చిన సందేశముల జదివిరి.

డా॥ పట్టాభిగారు బార్డోలీనుంచి సందేశాన్ని పంపుచు శ్రీలేడీ భారతజాతీయతను గాపాడిరనియు, విజయలక్ష్మీ పండిట్ నాయకత్వమున దాస్యవిమోచనము జరుగవలెననియు గోరిరి.

రాజకుమారి అమృతకౌరుగారు భారతదేశ భవిష్యత్తునందు, నూత్న పునర్నిర్మాణ కార్యక్రమములలోను భారతస్త్రీలు చేయదగిన దంతో యున్నదను విశ్వాసం తమకు దృఢమయ్యెనని తెలిపిరి

చాంగైషేకు సతి

చైనాకుంచి చాంగైషేకుసతిసందేశాన్ని తంతివార్తా పంపును భారతీయ స్త్రీల మంగళమునే చైనాస్త్రీలు కోరుచుండిరని తెల్పిరి.

ఇంకను ఇంగ్లాండునుంచి మిస్ లంకాస్టర్, బీర్‌బ్రెటన్, కొచ్చిను మైసూరు రాణీలు, రాధాబాయి సుబ్బరాయన్, అమెరికానుంచి ఆలిసుపాల్, అసఫాలీపతి, లలితకుమారి (విజయనగరం) రాణీ లక్ష్మీబాయి కజ్వాడీ, కాశీశ్వరరావు గారలు సందేశములు బంపిరి.

గాంధిమహాత్ముడు

నిర్మాణ కార్యక్రమానుష్ఠానమే భారతస్త్రీధర్మము. ఈ యంశమునే నేను దేశమున కంతకును ప్రకటనద్వారా వివరించుచుంటిని. మీ మహిళాసభయందును యీ భారతస్త్రీ ప్రత్యేక ధర్మమును గుర్తించుచు తీర్మానించెదరని నమ్ముచున్నాను.

శ్రీమతి సరోజనీదేవి

కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం పనివల్ల సభకు రాజాలకపోతిని. సభ శ్రీమతి విజయలక్ష్మీ పండిత అధ్యక్షత జయప్రదముగ జరుగునని ఆశించుచున్నాను. ఇపుడేర్పడిన ప్రపంచ క్లిష్టపరిస్థితుల నవగాహన చేసుకొని ధైర్యముతో ఆదర్శపూర్వక మార్గముల ననుసరించి, ప్రాచీనప్రతీచీ దేశములలోని స్త్రీల కేమాత్రమును వెనుకబడరనియు దేశభక్తిని ప్రకటించుచు దేశపురోభివృద్ధికి తోడ్పడదరనియు తెలియుచున్నది.

స్థాయిసంఘ సమావేశం

కాకినాడ, డిశెంబరు 28:— ఇప్పటికి రెండురోజులవరకుండియు అ. భా. మహిళాసభ స్థాయిసంఘ సమావేశములో చిత్తుతీర్మానములు చర్చించుచు నేడే అంగీకరించిరి. అట్లాంటిరుచార్హతను ఖండించుచును, దానిని భారతదేశమునకు వర్తింపజేయకపోవుటవలన ఇండియాలో సామ్రాజ్యత్వము శాశ్వతముగ నుండునని యు తీర్మానమంగీకరింపబడెను.

స్థాయిసంఘసభలకు హాజరైనసభ్యులలో శ్రీమతి రామేశ్వరీనెహ్రూ, రామారావు పతి, శివరావుపతి, సరళాదేవి, అమ్ముస్వామి నాథన్, కజమ్మపతి, ఊర్మిళా మెహతా, కేణుకరాయె, లీలా మునిశాయుడుగారలు కలరు.

అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత పిఠాపురం యువరాణీగారి యింట బసచేసిరి. ఇతర స్థాయిసంఘ సభ్యురాండ్రు కళాశాల భవనములలో విడిసిరి. ప్రతినిధులకు సైన్సుకాలేజిలో బస యేర్పాటుచేసిరి.

అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ రాక

బహుళ సన్మానము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, డిసెంబరు 27:— అఖిల భారత మహిళామహాసభాధ్యక్షురాలైన శ్రీమతి విజయలక్ష్మీపండిట్ గారు నిన్నరాత్రి గం॥ 6 30ల కలకత్తా మెయిలుమీద కాకినాడ దయచేసిరి. ఆమెకు కాకినాడ టౌన్‌హాల్ స్టేషనువద్ద అఖండస్వాగతమీయబడెను. సన్మాన సంఘాధ్యక్షురాలు పిఠాపురం యువరాణిగారు, కార్యదర్శిని బి. కామేశ్వరమ్మగారు, అ. భా. సభా కార్యదర్శిని ఊర్మిళా మెహతాగారు మంతుగా చామర్లకోట వెళ్లి అధ్యక్షురాలిని సగౌరవముగా ప్రత్యుత్థానము చేసి గౌరవించిరి. చాల ఉత్సాహవాతావరణమధ్యమున పండిట్‌గారి రైలు కాకినాడ స్టేషనులో ఆగినది. పండిట్‌గారిని పూలమాలలంకృతులజేసి గొప్పగౌరవముచేసిరి. శ్రీ॥ అమ్మన్న రాజా, సుశీలాబాయి, జా. సీతామహాలక్ష్మమ్మ, వే. పాపాయమ్మ, కృష్ణవేణమ్మ గార్లును, శ్రీ చా. రామసోమయాజులు, (న్యూఢిల్లీ పబ్లిక్ వైర్కర్సు,) పళ్ళంరాజు (జిల్లాబోర్డు ప్రెసిడెంటు), మొ॥ తిరుమలరావు, కే. దయానందరాజు (జిల్లా కాం. ఏజంటు) గార్లు పిఠాపురం యువరాజాగారు, దివాన్‌బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు, స్వచ్ఛందసేవకాధిపతులు సి. రామచంద్రరావు ఎం. ఏ., స్వరాజ్యలక్ష్మి బి. ఏ. గార్లును యింకను చాలమంది ప్రముఖస్త్రీలు పురుషులు స్వాగతములో నుండిరి.

రైల్వేస్టేషను బయట వారింజరంగు చీరలు గట్టిన స్త్రీ స్వచ్ఛందసేవకురాండ్రును, ఖాకీ ధరించిన హిందూస్కౌట్ బాలభటులును ఉభయ పార్శ్వముల బారు తీరి పండిట్‌గారికి స్వాగతమిచ్చిరి. యుద్ధస్థితివల్ల దీపకాంతులు మరుగుపడినప్పటికి అర్ధచంద్రకాంతివల్ల కొంతయైనను శోభ గన్పించెను. పిమ్మట పండిట్‌గారు పిఠాపురం మహారాజావారి బంగాళాలో బసకు మోటారులో వెళ్ళిరి.

నేడు ఉదయం 9 గం॥ నుండియు అ. భా. సభాస్థాయిసంఘసభ పి. ఆర్. ఆర్ట్సు కళాశాలలో జరుగుచున్నది. మాయూ సంఘకార్యక్రమ నివేదికలు చదువుట జరిగెను.

ఇంతవరకు వచ్చినవార్తలలో యీక్రింది వారలు గలరు. శ్రీ రామేశ్వరీనెహ్రూ (లాహోరు), కమలాదేవి (కర్ణాటక్), మృదులా బేన్ సారాభాయి (గుజరాతు), ధ. రమణారావు (సం॥ రాష్ట్రీయులు), ఎస్. ఆర్. మంత్రి (మైసూరు), కిట్టి సదాశివరావు (ఢిల్లీ), లీలామణినాయుడు (హైదరాబాదు), జె ఆర్. డాక్టరు (బొంబాయి) కేణుకరే (ఢిల్లీ), హెచ్.నేక్ (లేడి ఇర్విన్ కాలేజీ డైరెక్ట్రెస్, న్యూ ఢిల్లీ), రాజన్ నెహ్రూ (ఢిల్లీ), సుశీలా పండిట్ (బరోడా), లీలా భాద్‌భటే (సాంగ్లీ), తారాబాయి పట్వర్ధన్ (మహారాష్ట్రి), నిమ్మలాదేవి పి. దేశముఖ్ (అమరావతి), జయశ్రీరాయిజీ (బొంబె), కమలమ్మ ఎన్. దాస్ (బెంగళూరు), కజిన్స్ (మద్రాసు), కమలాబాగ్లె (బొంబాయి), అమ్ముస్వామి నాథన్ (మద్రాసు), క్లబ్‌వాలా (మద్రాసు) గార్లు.

తాయిలాండుపై బ్రిటిషు విమానదాడి

రంగూను, డిసెంబరు 29:— ప్రభుత్వ ప్రకటన యిట్లు గలదు:— 21 వ తేదీన మన విమానాలు తూర్పు తాయిలాండులోనున్న శత్రువిమాన కేంద్రములపై దాడిజరిపి, నేలనున్న విమానాలను పెక్కింటిని ధ్వంసంచేసినవి. చాల దిగువకుపోయి మరఫిరంగులతో వాటిని ప్రేల్చి, పెట్రోలు పంపులుగూడ నాశనంచేసినవి.

నార్వేకోస్తావై సైనిక నౌకా విమానాలశాఖ సమష్టిపోటు

లండను, డిశంబరు 28:— అడ్మిరాల్టి ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

డిశంబరు 27 వ తేదీని నార్వేకోస్తాసద్దు ముఖ్యముగా శత్రు నౌకలపై బ్రిటిషు సైనికనౌకా విమానశాఖల బలముతో సమష్టిగా దెబ్బ తీయబడెను. ఈ చర్య జయప్రదముగా సాగెను. మన నావలన్ని సురక్షితముగా తిరిగి వచ్చెను. వివరాలు తెలియగనే మరొక ప్రకటన గావింపబడును.

ఇపోమీదకు జపాను సేనల దండయాత్ర

పెరాకు నదిని దాటుటకై జపాను సేనల యత్నములు భగ్నమగుట

కోలాంలపూరు మీదను సుమాత్రాదీవిమీదను జపాను విమానదాడి

శత్రువులచే జక్కకుండా ఒక కోటి రబ్బరు చెట్లు ధ్వంసంచేయబడెను

సుంగీపటానీమీద బ్రిటిష్ విమానదాడి

సింగపూరు, డిసెంబరు 28:— ఇపోకు 25మైళ్ల ఉత్తరమున సుంగీపుటాన్ద్ద శుక్రవారమునాడు జపాను బ్రిటిషు కాపలాసేనలకు పోరాటములు జరిగియుండెను. ఈప్రాంతమున తరువాతగూడ యుద్ధములు జరిగినట్లు తెలిసినది. ఈ యుద్ధములు కేరలము కాపలాసేనలమధ్య జరిగిన పోరాటములు కావనియు, గొప్ప జపానుసేనలతో జరిగినయుద్ధములేయనియు తెలియవచ్చెను పిపోహారంగమునకు జపానువారు పంపుచుండిన గ్రొత్తసేనలు తమతమ ప్రదేశముల నాక్రమించుకొనుచున్నవి. ఒకవారమునుండియు మలయావాయువ్యతీరమున మందముగా నుండిన పోరాటము త్వరలో తీవ్రరూపము వాల్చవచ్చును. ఈ విశ్రాంతిని మనసేనలు వృథాచేయలేదు. విశ్రాంతి పుచ్చుకొనుట, తమస్థానములను పునర్నిర్మించుకొనుటమాత్రమే గాక మనసేనలు జపానువారి యుద్ధవిధానమును బాగుగా నవగాహన చేసికొనుచుండిరి. ఈ జపానువారిపద్ధతులు మనసేనలకు గ్రొత్తవిగా నుండెను.

మలయాలో సుంగీపటానీవద్ద జపానువారి విమానములు మకాముచేసియున్న పెద్ద విమానాశ్రయము కలదు. బ్రిటిష్‌విమానాలు అచటికి జల్లి బాంబులు వేసినవి. విమానాశ్రయంలో ఉన్న జపానువిమానాలలో అధమపక్షం 10 విమానాలైనను ధ్వంసమైనవి. ఈ విమానాశ్రయము మలయా ఉత్తరప్రాంతంలోని కెడాలో ఉన్నది. ఇచట జపానువారు విమానాశ్రయము పేర్పరచుకొని ఇచటనుండి ఇపోమీదకు, కోలాలంపూరుమీదకు విమానదాడులను సాగించుచున్నారు. అచటి బ్రిటిష్ రైలుమార్గములను ధ్వంసముచేయుటకు యత్నించుచున్నారు. ఆసుంగీపటానీలోని విమానాశ్రయం యీ వర్షకాలంలో చాలా బురదగా ఉంటుంది. అందువల్ల అచటి జపాను విమానాలు ఎక్కడికైనను ఎగిరిపోవుటకు కూడా వీలేక బ్రిటిష్‌విమానాలు వేసిన బాంబులకు ఆహుతియైనవి.

పెరాకునదీతీరమున యుద్ధము

పెరాకునది ప్రాంతమందు జపానుసేనలతో బ్రిటిషుసేనలు డీకొన్నవి జపానుసేనలు వెనుకకు తరిమివేయబడినవి. చాలా నష్టములు పాలైనవి.

మలయా యీశాన్యప్రాంతములో జపానుసేనల శాలూకు రోమోటారులారీలు పోవుచుండగా వానిపై బ్రిటిష్‌వారు ఫిరంగులను కాల్చి 2 లారీలను ధ్వంసంచేసిరి. బాంబులు వేయుటవల్ల 10 జపాను విమానాలు కూడా నష్టపరచబడెను. బాంబులవల్ల చాలా మంటలు శత్రువుల మకాములలో కలుగజేయబడెను. బ్రిటిష్‌విమానాలు క్షేమంగా తిరిగి వచ్చెను.

పెరాకునదీ ప్రాంతమున శత్రుసేనలతో బ్రిటిష్‌సేనలకు సంఘర్షణము కలిగెను. పెమోరు ప్రాంతంలో ఉన్న బ్లాంజా చుట్టుప్రక్కల బ్రిటిష్‌సేనలు గస్తీ తిరుగుచున్నవి. ఇచటనున్న జపానుసేనలు వెనుకకు తరిమివేయబడెను. చాలా నష్టములకు పాల్పడెను.

పెరాకునదిని దాటుటకు జపానుసేనల ప్రయత్నం

పెరాకునదిని దాటుటకు జపానుసేనలు ప్రయత్నము చేయుచున్నది. కాని, బ్రిటిషు ఫిరంగులు వారిమీద బారుచేయబడి కాల్చబడుచున్నవి. జపానువారి ప్రయత్నములను సానిధ్యడములేదు.

మలయాదేశస్థులవలెనే కొందరు జపానుసైనికులు దుస్తులు ధరించి తిరుగుచుండగా అట్టివారు కొందరు నిన్న పట్టుకొనబడిరి.

సుంగీపటానీ విమానాశ్రయంమీద బ్రిటిషువిమానాలు బాంబులను వేయుటవల్ల చాలాచోట్ల మంటలు లేచెను. ఒకచోట బ్రహ్మాండముగా ప్రేలెను. అందువల్ల పుట్టిన అగ్నిజ్వాల 50 మైళ్లవరకు బ్రిటిషువిమానాలకు కన్పించుచునే యుండెను. విమానదాడి సల్పిన బ్రిటిషువిమానము లన్నియు క్షేమంగానే తిరిగివచ్చెను.

ఇపోపట్టణమును పట్టుకొనుటకు జపానువారి ప్రయత్నము

ఈమధ్య కొలదిదినములనుండియు జపానుసేనలు విశ్రాంతిగైకొనినవి. గ్రొత్తసేనలను తెచ్చుకొని బలము చేకూర్చుచున్నవి. మలయాలో ఇకను దక్షిణముగా దండయాత్ర సాగించుటకు పట్టుదలతో ముందుకు నడచుచున్నది. ఇపోపట్టణమును పట్టుకొనుటకు వారు ప్రయత్నం సాగించుచున్నారు. అందుకై పూర్తిగా విజృంభించుచున్నారు.

పెమోరు ప్రాంతంలో యీ జపానుసేనలతో బ్రిటిషుసేనలు నేడు ఆదివారమునాడు డీకొన్నది.

ఇపో పట్టణానికి ఉత్తరంగా 10 మైళ్ల దూరంలో పెమోరుపట్టణం కలదు. ఇది రైల్వే లైనుమీదను, రాజమార్గంమీదను ఉన్నది

పెమోరునుండి నలువైపులకు చాలా రోడు పోవుచున్నవి. ఇపో ప్రాంతంలో ఉన్న అనేక తగరపు గనులకు ఈరోడు పోవుచున్నది. ఇపోవద్దకు కూడా ఒకరోడ్డు పోవుచున్నది.

ఇచట జపానుసేనలు వెనుకకు తరిమివేయబడెను. జపానుసేనలు చాలా నష్టపడినవి కాని, జపానుసేనలు పెరాకు నదిని దురికొన్ని ప్రదేశములందు దాటుటకు ప్రయత్నించుచున్నది. కాని ఆ నదీతీరము వద్దనున్న కొన్ని ఎత్తయిన కొండలమీద బ్రిటిషు ఫిరంగులు బారు చేయబడియున్నవి. జపాను సేనలమీద గురిచేసి, ఆనదిని జపానుసేనలు దాటకుండా కాల్చబడుచున్నవి.

మలయాలోని తగరపు గనులకు నిధియైన ప్రాంతము యిపోనగరమై యున్నది. ఇది తగరనగరము అని జగత్ప్రసిద్ధివహించియున్నది. ఈపట్టణముమీద జపాను విమానాలు నిరంతరముగా దాడివెడలి బాంబులు వేయుచున్నవి.

గత 4 దినములలోను 18 విమానదాడులు యీనగరంమీద జరిగినవి.

ఇపోనగరాన్ని పట్టుకొనుటకై జపానుసేనలు యత్నించుచున్నవి.

ఈ నగరము సింగపూరుకు 800 మైళ్లు ఉత్తరముగా నున్నది.

ఇపోకు ఉత్తరంగా 15 మైళ్లలో జపానుసేనలు

జపానుసేనలు ఇపోపట్టణమును రెండువైపులనుంచి ముట్టడించవలెనని కత్తెరవ్యూహముగా వచ్చుచున్నారు. ఆదివారమునాడు జపానుసేనలు ఇపోకు ఉత్తరముగా 15 మైళ్లలో ఉన్నవి. కాని, మరికొన్ని చిన్న జపానుపటాలములు ఇపోకుప్రక్కగా పెరాకునదీతీరమున ఇపోకు 15 మైళ్లు పైర్భాగాన్న బ్లాంజావద్దకు చేరినవని తెలియుచున్నది.

కౌలాలంపూరుమీద విమానదాడి

శుక్రవారమునాడు మలయాకు ముఖ్యపట్టణమైన కౌలాలంపూరుమీద జపానువిమానాలు బాంబులువేసెను. అచటనున్న ఆలయములకు ఆరాధనమందిరాలకు చాలా నష్టము కలిగెను. ఒక మసీదుపై బాంబు పడినది. దానిలో నమాజుచేయుచున్న ముస్లిం మరణించిరి

శూన్యక్షేత్ర ప్రయోగము

జపానుసేనలు మలయాలో ప్రవేశించినవానని, అచట వారికి ఆహారపదార్థాలు గాని, సామగ్రులుగాని, ఏమన్నీ లభించకుండా అచటిప్రజలు సర్వం శూన్యం చేస్తున్నారు. అందువల్ల మలయాలోనికి వచ్చే జపాను సేనలకు కావలసిన ఆహారవస్తు సామగ్రులను అన్నింటిని తాయిలాండులోనుంచి తెచ్చుకోవలసివచ్చుచున్నది. వారి కిచట రాకపోకల సౌకర్యాలకు కూడా చాలా యిబ్బందులు కలుగుచున్నది. ఇచటి రైల్వేరహదారులు వారికి ఉపయోగపడకుండా బ్రిటిషువారు ధ్వంసంచేయబోవుచున్నారు. అందువల్ల జపానుసేనలు ముందుకుపోవుటకు చాలా కష్టనష్టముల పాలగుచున్నవి. జపానుసేనలు ముందుకుపోతూవుంటే, వెనుకనుంచి వారిసేనలకు చాటుమాటుగా అనేక విఘాతములను మలయాలోని ప్రజలు కలుగజేయుచుండగలరు.

సింగపూరుపై జపాను విమానాలు కరపత్రములను పడవేయుట

క్రిస్మసుపండుగరోజున (25 తేదీని) సింగపూరుమీద జపానువిమానము కొన్ని కరపత్రములను కట్టుంకట్టులుగా పడవైచెను.

"తెల్ల పిశాచాలను పవిత్ర విజయాగ్నిజ్వాలలో ఆహుతిచేయండి"అని ఆ కరపత్రములలో ముద్రింపబడియున్నది. ఆ కాగితం రెండవ వైపున ఒక బొమ్మ ముద్రింపబడియున్నది. ఆడనిజాతివారు కొందరు తమ కాగడాలను చేతబట్టుకొని సాము చేయుచున్నట్లుగా ఆబొమ్మలో కలదు. ఈకాగితపుకట్టలు కొందరు జనులకు దొరికినవి.

జపానుసేనలపై పొంచి బ్రిటిష్‌సేనలు మీదపడుట

డిసెంబరు 22-23 తేదీ రాత్రి పెరాకు ఉత్తరభాగమందు చాటుగాఉన్న ప్రదేశంలో బ్రిటిషుసేనలు దాగియుండెను. జపానుసేనలపై ఆకస్మికముగా పడెను. జపాను మోటారుసైకిలు సైనికులు మాత్రము నిరాటంకముగా పోనివ్వబడిరి. అందువల్ల వారి వెనకగా వచ్చుచున్న పెద్దసేన నిర్భయంగా ముందుకు సాగివచ్చెను. వెంటనే బ్రిటిషు సైనికులు ఫిరంగులు కాల్చిరి. 80 మంది జపాను సైనికులు ఆరోడ్డుమీద చచ్చిపడియుండిరి. అటు పిమ్మట శత్రుసేన మరొక ప్రక్క జైపుగా వాలుపక్క యత్నించెను. అక్కడకూడా బ్రిటిషుసేనలు పొంచియుండెను. అచటకూడా వారిమీద ఫిరంగులతో కాల్చగా 30 మంది జపాను సైనికులు మరణించిరి. అటు పిమ్మట శత్రుసేన మరొక ప్రక్క జైపుగా వాలుపక్క యత్నించెను. అక్కడకూడా బ్రిటిషుసేనలు పొంచియుండెను. అచటకూడా వారిమీద ఫిరంగులతో కాల్చగా 30 మంది జపాను సైనికులు మరణించిరి. అటు పిమ్మట అక్కడి మిట్టప్రదేశాన్ని శత్రుసైనికులు ఎక్కుటకు సాగించిరి. కాని అప్పుడు కూడా బ్రిటిషుసేనలు వారిపై తుపాకులు కాల్చెను. మన బ్రిటిషుసైనికులలో యెవ్వరును మరణించలేదు.

శత్రువులకు చేజిక్కకుండా కోటిరబ్బరుచెట్లు నాశనంచేయబడినవి

పత్రికాప్రతినిధులందరూ పెరాకునదీ ప్రాంతమునఉన్న కీలాకాంగ్పారు వద్దకు క్రిస్మసుపండుగనాడు వెళ్లిరి, అది యుద్ధాంగభాగమే. చైనావారు అనేక కుటుంబాలవారు తమ సంసార సామగ్రుల నన్నింటిని పెద్దబుట్టలలో కట్టుకొని, రిక్షాలమీద వేసుకొని పట్టణం వదలిపెట్టి వెళ్లి పోతూ ఉండగా చూచినాము- అని రూటరు ప్రత్యేకవిలేఖరి తెలియజేయుచున్నాడు.

అనేకరమ్యమైన భవనములన్నీ పాడుపడి ఉన్నవి. యూరోపియనులక్కబ్బు మందిరములు నిర్జనంగా ఉన్నవి.

ఆప్రాంతములలోని రబ్బరుతోటలు శత్రువుకు చేజిక్కకుండరమారమి ఒకకోటిరబ్బరు చెట్లు పడగొట్టివేయబడినవి. శత్రువులకు చేజిక్కుటకు అవకాశ మున్నటువంటి ప్రతి పల్లెయును ప్రతిపట్టణమును శ్రద్ధగా ధ్వంసీకరణం చేయబడి విడిచిపెట్టబడుచున్నవి. ఆహారాలు పానీయాలు శత్రువులకు దొరకకుండా నాశనం చేయబడుచున్నది. భవనములు రంగెలను పడగొట్టివేయబడుచున్నవి.

సుమాత్రామీద జపాను విమానదాడి

బటేవియా, డిసెంబరు 28:— 17 జపానువిమానాలు సుమాత్రాదీవిలోని రెండాను విమానాశ్రయముమీద ఆదివారం సాయంకాలం బాంబులువేయబడెను. ఆకాశగోడులలో కొందరు జపాను సైనికులు రెండాను విమానాశ్రయానికి 10మైళ్లు బయటదిగిరి. పోరాటమింకను అచటసాగుచున్నది.

జపాను యుద్ధనావపై ఆస్ట్రేలియా విమానాలు బాంబులువేయుట

బటేవియా, డిశంబరు 28:— ఒక జపాను క్రూయిజరుమీద ఆస్ట్రేలియా విమానాలు బాంబులువేసెను.

మినహాసా ద్వీపకల్పం మీదను జపాను విమానాలు వచ్చి మరఫిరంగులను బారుచేసి కాల్చెను. చాలా నష్టము కలిగెను.

న్యూ గినియా దీవి ఉత్తరపు కోస్తామీద జపాను విమానాలు ఆదివారంనాడు బాంబులువేసెను. ఇర్లు అంగర్లు ఆఫీసులు చాలా ధ్వంసమైనవి. ఇంకా అనేకచోట్ల మంటలు మండుచునే ఉన్నవి. ఒకడు మరణించెను, చాలామంది గాయపడిరి.

మెడానుమీద జరిగిన విమానదాడిలో 20 మంది మరణించిరి. డచ్చి యీస్టుయిండీసు విమాన రహదారి కార్యాలయంమీద బాంబు పడెను. బయలుదేరబోవుచున్న ఒక విమానము తగులబడినది.

శ్యాంప్రసాదుముఖర్జీగారు

కలకత్తా వచ్చుట

కలకత్తా, డిశంబరు 29:— మీరు తక్షణం కలకత్తాకు రావలెనని బెంగాలు ప్రధానమంత్రి ఫజలులుహుకుగారు కలకత్తానుంచి బీహారులో కోల్గాంలో డిటెయిను చెయ్యబడిన హిందూమహాసభరక్షిం గుస్రెసిడెంటు డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీ గారికి అర్జంటు టెలిగ్రాం పంపారు. ఆ తంతివార్త చేరగానె ముఖర్జీ గారు కోలుగంజిలోని బసలుదేరి యీవార్త పొద్దున్న కలకత్తావచ్చారు. వీరు మొన్న 27 వ తేదీ మధ్యాహ్నం కోలుగంజిలోని బసలుదేరి మదుపూరుమీదుగా కలకత్తావచ్చారు. 27 వ తేదీనే డిటెన్షను వుత్తరువు రద్దుచేయబడెను.

ఈవార్త పొద్దున్న హౌరా రైల్వేస్టేషనులో వందలకొలది ప్రజలు ముఖర్జీగారికి ఘనమైన స్వాగతమిచ్చారు. వివిధ సంఘాలవారున్నూ నాయకులున్నూ, ముఖర్జీ

మనీలాపై మరియొక విమానదాడి

రెండుగంటలపైగా బాంబుల వర్షము

జపాను విమానముల నెవ్వరు ప్రతిఘటింపలేదు

క్రిందుగావచ్చి అవి యిష్టమువచ్చినట్లు బాంబులువేసెను

'సైనికదృష్టిలో' దాడి నిష్ప్రయోజన మనుట

లండను, డిశంబరు 28:—

కనబడనివారికై రక్షణదళము లింకను వెదకుచుండగా, నిన్నటి దాడి వలన కలిగిన మంటలను యింకను ఆర్పుచుండగా, నేడు ఉదయము మనీలాపై మరియొకదాడి- జరిగెను అని న్యూయార్కు రేడియో ప్రకటించెను.

మనీలా, డిశంబరు 28:—

నేడు (ఆదివారము) జపానువిమానములు మరల నిస్సహాయముగానున్న మనీలా పట్టణముమీదికి వచ్చి రెండుగంటలకు పైగా ప్రచండమగు దాడిగావించెను. జపానువారు రెండువందల బాంబులకుపైగా వేసిరి. నగరము యొక్క దిగువభాగముమధ్య ఇవి పడెను. పాసిగ్ నదిలో కట్టివేయబడియున్న బోట్లను నాశముచేయవలెనని జపానువారు నదిలో బాంబులు వేసిరిగాని వారిప్రయత్నము ఫలప్రదముకాలేదు. విమానదాడి హెచ్చరికలు ఉ॥ 11-24 ప్రారంభమయ్యెను. 1-28 గంటలకు శత్రువిమానములు వెళ్లిపోయినట్లు హెచ్చరిక జరిగెను. 4-30 గంటలకు నాల్గు ప్రదేశములలో పెద్దమంటలు భీకరముగా మండుచుండెను. సాంటేగో ప్రాంతకోట మీదను, ప్రెజరీ భవనముమీదను, డాలెట్రాను కళాశాల భవనముల పైనను, ఒక పత్రికా కార్యాలయముపైనను బాంబులు పడి అన్నీ తునలబడెను. జపానువిమానముల నెవ్వరు ప్రతిఘటింపలేదు. అవి క్రిందుగా వచ్చి యిష్టమువచ్చినట్లు బాంబులువేసెను. లేవుప్రాంతములో మెండుగ బాంబులువేసి తరువాత జపానువిమానములు గోడలమధ్య నున్న నగరప్రాంతముపై దృష్టిబరపిరి. అధమపక్షము 5 విమానదళములైనను వచ్చెను. ఒక్కొక్కదళములో 9 విమానములుండెను. జపానువారు దళములను విభాగించి మూడింటి చొప్పున ఎగిరి, వెంటవెంటనే బాంబులను క్రిందికి విదల్చిరి.

మిలిటరీ దృక్పథమునుండి దాడి విఫలమయ్యెను

మనీలా, డిశంబరు 28:—

నేడు (ఆదివారము) రెండవసారి లేవు ప్రాంతముపైనను, పాసిగ్ నదియందలి నావల పయినను జపాను విమానములు బాంబులు వేసెను. నైరృతివైపుగా వీచుచున్న గాలి అగ్నిదేవునికి బాగుగా సాయపడినది. మంటలు వ్యాపించుచున్నట్లు లేవుప్రాంతము నందలి గొప్పమేడమీద నున్న రూటరభవనమునుండి కనవచ్చెను.

నిన్ననే గొప్పదాడిజరిగి, ఆ ప్రాంతము నుండి ప్రజలు వెళ్లిపోయి యుండుటచేత జననష్టము విస్తారముగా జరగలేదని నమ్ముచున్నారు. జపానువారు వేసిన బాంబులకును నష్టమునకును పరిపోల్చుచో మిలిటరీ దృక్పథమునుండి దాడి నిష్ప్రయోజనమైనదని చెప్పవచ్చును.

అమెరికను ప్రకటనను జపాను నిరాకరించుట

టోకియో, డిసెంబరు 28:—

మనీలా బహిరంగపట్టణ మని అమెరికావారు గావించియుండిన ప్రకటనను లూజాను నందలి జపాను సేనలు నిరాకరించినట్లు శికిడు గొప్ప జపాను సైనికాధికారి చెప్పెను.

ఇట్టిప్రకటన తమ్ము బాధింపదనియు, తమ యుద్ధకార్యక్రమమును నెరవేర్చుకొనుట కవసరమగు సన్నిచర్యలు జపానువారు గయికొందురనియు అతడు చెప్పెను. మనీలానగరము జపానువారిని ప్రతిఘటించుటకు కేంద్రముగా నుండెను. మనీలాకు దగ్గరగా ముఖ్యమైనసైనిక, నావిక కేంద్రము లుండెను. ఈ కారణముచేత తాము మనీలాను బహిరంగపట్టణముగా భావింపజాలరు. ఐనను, జపానువారు సైనికలక్ష్యములపై మాత్రమే దాడిచేయుదురు- అని సైనికాధికారి చెప్పెను.

మనీలాలో బ్లాకౌటు నియమములు రద్దు చేయబడినవి

మనీలా, డిశంబరు 28:—

నగరములో దీపములనన్నిటిని ఆర్పివేయవలెనని 15 రోజులక్రిందట గావింపబడియుండిన ఉత్తరువు నేటితో అంతమయ్యెను. 'బ్లాకౌటు నియమములన్నియు నేడు రద్దయ్యెను.' నేటి రాత్రియు, ముందురాత్రులలోను మనీలాలో దీపములు వెలిగింతురు' అని ఉద్యోగస్థులు కలరు. ఈ ఉత్తరువును మొదట అమెరికాసైనికాధికారులు గావించియుండిరి. తరువాత ఈ ఉత్తరువును సైనికాధికారులు ధృవపరిచిరి.

ప్రజలకు ధైర్యమును పెట్టుటకు జపానువారు మనీలాపై గావించుచున్న దాడులవిషయమై పత్రికలలో ఈ క్రిందివార్తలు కలవు:—

"మనిలాను బహిరంగపట్టణముగా ప్రకటింపక పూర్వము జపానువారు 'సివిలియన్' భవనాదికములపై బాంబులు వేయకుండిరి. కాని, మనిలాను బహిరంగపట్టణముగా ప్రకటించి, నగరమునకు సైనికసహాయము, వైమానికసహాయము లేకుండ చేసిన తరువాత 'సివిలియన్' భవనములపై జపానువారు యిష్టమువచ్చినట్లు బాంబులు వేయనొడగిరి. సివిలియన్ భవనము లనగా బంతెవలు, మఠములు, దేవాలయములు, నివాసగృహములు, బ్యాంకులు మున్నగు వ్యాపారగృహములు.

ఫిలిప్పైనులలో తీవ్రపోరాటము

టాయూగ్ పట్టణము అనేకసార్లు చేతులు మారుట

జపానువారు క్రొత్త సైన్యములను దించుచున్నారు

మనిలా, డిశంబరు 28:—

మనిలాకు ఉత్తరముగా 115 మైళ్ల దూరమునను, లింగాయనుకు తూర్పుగా 35 మైళ్ల దూరమునను వున్న చిన్నపట్టణము 'బాయూగ్' అనేకసారులు చేయటమారినది. ఈపట్టణముపట్ల చాల భయంకరమగు పోరాటము జరుగుచున్నది. ఫిలిప్పీ సైనికులు యింకను ప్రతిఘటించుచున్నట్లు కడపటి వార్తలవలన తెలియుచున్నది. సాంటేగోగవర్నరు నిన్న యిచ్చటికివచ్చెను. పంగాసినన్ రాష్ట్రములతో టెలిఫోను తంతి ఉత్తరప్రత్యుత్తరములు సరిగా జరుగుటలేదు. ఈకారణముచేత అచ్చట స్థితిగతుల విషయమై నేను చెప్పజాలను అని ఆయనచెప్పెను.

ఫిలిప్పైను యుద్ధతీవ్రత తగ్గుట

వాషింగ్టను, డిసెంబరు 28:—

ఫిలిప్పైనులలో యుద్ధతీవ్రత తగ్గినదని యుద్ధశాఖవారు ప్రకటనగావించుచున్నారు.

జపానుసేనలు దిగుచుండుట

వాషింగ్టను, డిశంబరు 28:—

ఆదివారమురాత్రి ఈక్రింది ప్రకటన జరిగెను:-

లూజానునందలి అన్నిరంగములలోను పోరాటము అప్రధానమైనదిగా నుండెను. లింగాయనగల్ఫులోని డెమార్టిస్ దగ్గరగా జపానువారు క్రొత్తసైనికులను బహుసంఖ్యాకులుగా దింపుచున్నారు. జపానువారు విమానములపై నుండి గూడ బాంబులు వేయుచున్నారు. ఇతరప్రాంతములలో విశేషము లేమియులేవు

మనిలా, డిసెంబరు 29:—

లింగాయను రంగమునందు ఒక ప్రదేశమున జపానుసైనికులు వెనకంగ వేయుచున్నారు. ఫిలిప్పైన్ సైనికుల యెదుట వారు ఆగజాలకున్నారు- అని ఉత్తర లూజానునందలి అమెరికను ఆఫీసరొకడు 'మనిలా బుల్లిటిన్' పత్రికవారికి చెప్పెను. ఫిలిప్పైన్ సైనికులు అద్వితీయముగా పోరాడుచున్నారు. అమానవమైన ధైర్యసాహసములను వారు చూపుచున్నారు. విమాన విధ్వంసక తతిష్నికలు బాగుగా పనిచేయుచున్నవి. శనివారమునాడు అని 9 శత్రువిమానములను పడగొట్టెను-అని అతడు చెప్పెను.

జపాను నౌకావిఘాతము

మనిలా, డిశంబరు 28:—

దక్షిణమిండనాడ్ ద్వీపములకావల సైనికులతో నిండియున్న ఒక జపానువారి సప్లయి నౌకను అమెరికాబాంబర్లు ముంచివేసెనని జనరల్ మాక్ఆర్థరు కార్యాలయమునుండి ప్రకటనచేయబడినది. ప్రకటనలో ఈ క్రింది విధముగాకలదు. సైరృతిదిక్కుగా శత్రువుల ఒత్తిడి హెచ్చుచున్నది. మనసైనికులు ధైర్యసాహసములతో ప్రతిఘటించుచున్నారు. ఉత్తరమున సైనికసంచలనము బహుకొద్దిగా నున్నది. మన విమానములు నిన్న అధమపక్షము మూడు శత్రుబాంబరులను కూల్చివేసెను. క్రిస్టమస్ రాత్రి మన బాంబర్లు డావోలోని శత్రుసప్లయినౌకలపై బాంబులు వేసి ఒక్కదానిని ముంచివేసెను.

పసిఫిక్ యుద్ధంగూర్చి కర్టిన్ అభిప్రాయం

ఆస్ట్రేలియాలో విమర్శ

సిడ్నీ, డిసెంబర్ 28:—

పసిఫికు యుద్ధములో ఆస్ట్రేలియాకు రష్యా, అమెరికను సహాయ మవసరమని ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్ గారు చేసిన ప్రకటనను సిడ్నీ హెరాల్డు పత్రిక విమర్శిస్తూ అట్టి ప్రకటన చింతింపదగినదని వ్రాసెను. అక్షరాజ్యాలను ఓడించుటకంటె ఆస్ట్రేలియా రక్షణ ప్రధానవిషయమని కర్టిన్ గారిభావన అయినట్లు బ్రిటను అమెరికాలందు ఎంచరాదనియు, అట్టిభావ మెన్నటికి ఆస్ట్రేలియా ప్రజలదికాదనియు, బ్రిటను రక్షణ ఆస్ట్రేలియాకు ఎంత ముఖ్యమో ఆస్ట్రేలియా ప్రజలకు బాగా తెలుసునని యు, శింగపూరులో బ్రిటిషు డబ్బుతో ఏర్పడిన రక్షణలు ఆస్ట్రేలియా రక్షణకు ఎంత తోడుపడగలవో వారికి తెలియనే యున్నదనియు పత్రిక వ్రాసెను.

అమెరికారాష్ట్రాల సాహాయ్యంకంటె బ్రిటిషుసాహాయ్యం అముఖ్యమని భావించుటకంటె ఆస్ట్రేలియాకు స్వనివాళకరమగు సంగతి వేరేయుండదని మాజీప్రధాని విలియం హ్యూస్ గారు పైవిమర్శ చేసి విమర్శిస్తూ పలికిరి. బ్రిటను ఆస్ట్రేలియాను ఎల్లకాలము రక్షిస్తూనే వచ్చినది. ఫ్రాన్సు పతనముతోనూ, నాల్గు బ్రిటను యుద్ధనౌకలు మునిగినతోడనే యిపుడు అమెరికారాష్ట్రదేశాలు ఆస్ట్రేలియా మిత్రదేశాలుగా నుండియుండవు.

కర్టిన్ గారికి చర్చిల్ ప్రత్యుత్తరం

క్యాన్బెరా, డిశంబరు 28:—

వాషింగ్టన్ యుద్ధసమ్మేళనమందు ఆస్ట్రేలియా అభిప్రాయం తెలుపుతూ కర్టిన్ గారు చర్చిల్ గారికి పంపినలేఖకు చర్చిల్ గారు కర్టిన్ గారికి వ్రాసిన ప్రత్యుత్తరము అందినదని అధికారిత్వా తెలుస్తున్నది. ఈ ప్రత్యుత్తరం గూర్చి మంగళవారంనాడు మెల్బోర్నులో యుద్ధక్యాబినెటు చర్చించును. లేఖధోరణి ప్రోత్సాహకరంగా నున్నదని తెలుస్తున్నది.

శత్రుస్థావరాలపై బ్రిటిషు విమానదాడులు

నార్వే హాలెండులలో విమానాశ్రయాలు బాంబుచేయబడెను

లండను, డిశంబరు 28:—

ఆదివారంనాడు విమానశాఖ ప్రకటన యిట్లు తెలిపెను.

బ్రిటిషు విమానాలు నిన్నరాత్రి పశ్చిమ జర్మనీలో లక్ష్యాలమీద దెబ్బతీసెను. డుసెల్ డ్రాఫ్‌లో పారిశ్రామిక జిల్లాలమీద తీవ్రంగా బాంబులు పడవేసెను. అనేక స్థలాలలో మంటలు లేచినవి.

హాలెండులో స్పోర్టర్బర్గు విమానాశ్రయం బాంబు చేయబడెను.

బ్రెస్టు, బోలోను నౌకాసాపరాలపై దెబ్బతీయబడెను. 7 బాంబర్లు తిరిగిరాలేదు.

రెండు బ్రిటిషునావలు మునుగుట

లండన్, డిశంబరు 28:—

బ్రిటిషునావలు ఛార్జినాయను, రోసలీయను మునిగినవని నేటిరాత్రి అడ్మిరాల్టి ప్రకటన తెలిపినది.

బ్రిటనుపై కొద్ది శత్రువిమాన సంచలన

లండన్, డిశంబరు 28:—

బ్రిటనుమీద నిన్నరాత్రి కొద్దిశత్రువిమాన సంచలనం ఊరడినని, ఇంగ్లాండు యీశాన్యమున నొకచోట బాంబులు పడవేయబడెనని నష్టం అల్పమనినిన్న విమానశాఖ ప్రకటన తెలుపుచున్నది.

చైనా ఇండియాలకు కొత్త విమానమార్గం

చైనా బర్మాలైను కలకత్తా వరకు పొడిగింపబడెను

చుంకింగ్, డిశంబరు 28:—

చుంకింగను, కలకత్తాను కలుపుచో నొక కొత్త విమానమార్గం, చైనా బర్మాలైను ఇండియావరకు పొడిగిస్తూ స్థాపింపబడినట్లు ఆదివారంరాత్రి చుంకింగ్ రేడియోలో ప్రకటింపబడెను. క్రమముగా రెండు ప్రయాణాలు జరుపబడును.

లిబియా యుద్ధం

జనరలు రామెల్ విధిలేక తిరిగి పోరాడుచుండుట

బ్రిటిషు ఇంపీరియలు సేనల పురోగమనమును ఆలస్యపరచటానికి శత్రువన్నాగం

బెంగాజీకి దక్షిణంగా 100 మైళ్లదూరమున శత్రువు క్రొత్తశ్రేణిని ఏర్పరుచుకొనుట

కైరో, డిసెంబరు 28:—

జనరలు రామెల్ తిరిగి యుద్ధం చేసేందుకు మరలెను.

బెంగాజీకి దక్షిణంగా 100 మైళ్లదూరమున ఆజెడబ్యా ప్రాంతమున ట్రిపోలీరోడ్డువైపు వెళ్లుచుండిన జనరలు రామెల్ సైన్యం విధిలేక మరలి పోరాడుచున్నది. రామెల్ క్రొత్తశ్రేణిపై ప్రధాన బ్రిటిషుసేనలిప్పటికే దాడి చేయుచున్నవి.

బ్రిటిషుసేనల పురోగమనం ఆలస్యపరచటానికి పన్నాగం

సాధ్యమైనంతవరకు బ్రిటిషుసేనల పురోగమనాన్ని ఆలస్యపరచటానికి ఆక్రోశాదళాలు యత్నిస్తున్నవిగాని, శత్రువు విశేషంగా పోరాడుటలేదు. జెడబ్యాకు ఉత్తరంగా నుండు ఇటాలియనులు పోరాడేందుకు నిరుత్సాహం జూపుచున్నారు.

ట్రిపోలీవైపుఉపసంహరించిన జర్మను ఇటాలియను విమానదళాలు యింకా అపుడపుడు కొంతసంచలనము జూపుచున్నది. క్రీటు గ్రీసులనుండి బాంబర్లు మన రవాణాలమీద దెబ్బతీయటానికి ఉపయోగింపబడుచున్నవి.

శత్రువుకు రక్షితస్థలాలులేవు

కైరో, డిసెంబర్ 28:—

జెడబ్యాప్రాంతమున శత్రుసేనలపై మిత్రమండలిసేనలధాటి ఎక్కువ చేయబడుచున్నదిగాని శత్రుసేన లీప్రాంతమున మరలి పోరు కొనసగటానికి ఉద్దేశ్యముకలిగియున్నవో లేక పశ్చిమమునకు తమసేనలు ఉపసంహరించుకొనేందుకు వీలయ్యేందుకు బ్రిటిషుదాడులను ఆలస్యపరిచే ఉద్దేశ్యంతోనున్నవో తెలియకున్నది.

జెడబ్యాప్రాంతమున శత్రువుకు కొన్ని టాంకులున్నవని ఎంచబడినవేగాని రక్షిత స్థలాలు మాత్రం లేవని తెలుస్తున్నది. బ్రిటిషు సేన లిపుడు శత్రుశేషమును నిర్మూలించుటకే యత్నిస్తున్నవి.

పదాతి దళాలు శత్రువుకు పోటు తగిలిస్తూడుటేగాక ఆర్ ఏ యఫ్ విమానాలు కూడా కడుతీక్షణముగా శత్రు రవాణా మోటార్లమీద పెట్రోలు సప్లయిలమీద దెబ్బ తీస్తున్నది.

జెడబ్యా ప్రాంతమున బ్రిటిషుసేనల ధాటి

కైరో, డిసెంబరు 28:—

ఆదివారం వెలువడిన మధ్యప్రాచ్య ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

జెడబ్యా ప్రాంతమున శత్రువుపై మన సేనల పోటుయొక్క ధాటి హెచ్చినది. బెంగాజీ జెడబ్యాలమధ్య పెద్దశత్రుసేనలు ఎక్కడ లేవు. మిగిలియున్న, స్వల్పసేనలు హతమార్చబడుచున్నవి. జెడబ్యాకు నైరృతిగా మన విమానాలు యింకా కొన్ని శత్రు రవాణాబండ్లను పెట్రోలుబండ్లను నాశమొనర్చెను.

లిబియాకు కొత్త నాజీ సేనలు?

లండను, డిసెంబర్ 28:—

జనరలు రామెల్ గారికి సహాయ్యముగా కొత్త నాజీ సేనలు ట్రిపోలికి చేర్చబడెనని వార్తల విషయమై తన కేమీ సమాచారము తెలియదని యొక సైనిక విమర్శకుడు తెలిపెను.

యుద్ధరంగ మంతటను రష్యనుల పోటు యొక్క ధాటి యింకా తగ్గలేదని యీ విమర్శకుడే చెప్పెను.

సోవియటు - బ్రిటను అన్యోన్యసహాయము

ఈడెను-స్టాలిన్-మాలటావు సంభాషణలు

యుద్ధనిర్వహణము, యుద్ధానంతర వ్యవస్థవై సంపూర్ణ ఏకీభావము

నాజీతత్వమును నిర్మూలించుటకు ఇరువురి దృఢసంకల్పము

మాస్కో, డిశంబరు 28:—

బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెను గారు మాస్కోలో స్టాలిన్, మాలటావు గారలను కలిసికొని యుద్ధ నిర్వహణమును గూర్చియు, యుద్ధానంతర ఐరోపా పునర్నిర్మాణమును గూర్చియు చర్చించి యుండిరని నేటి రాత్రి బ్రిటను, సోవియటులు సమష్టిగా చేసిన ప్రకటన యొకటి తెలుపుచున్నది.

యుద్ధ నిర్వహణ విషయమునను ముఖ్యముగా హిట్లరు జర్మనీని పూర్తిగా ఓడించు నావశ్యకత విషయమునను ఉభయ దేశములకు సంపూర్ణముగ ఏకీభావము కలిగెను. సోవియటు బ్రిటనుల సన్నిహిత సహకారమునకు మాస్కో సంభాషణలు సాధనభూతములని ఉభయ పక్షముల వారు దృఢముగా నమ్ముచున్నారు. అని ప్రకటనలో కలదు. సోవియటు, బ్రిటను సమిష్టి చేసిన ప్రకటన ఈ క్రింది విధముగా నున్నది:—

1941 సం॥ డిసెంబరు ఉత్తరార్ధ భాగమున బ్రిటను పక్షమున ఈడెనుగారికిని, రష్యా పక్షమున స్టాలిను, మాలటావుగార్లకును యుద్ధ నిర్వహణ విషయము, యుద్ధానంతర శాంతి స్థాపన విషయాలపై ఒక సభ జరిగి యుండెను. బ్రిటనునందలి సోవియటు రాయబారి మెయిస్కీ గారు, సర్ స్టాఫర్డు క్రిప్సు ఈ సంభాషణలలో పాల్గొని యుండిరి. మరియు కొన్ని సభలకు బ్రిటిష్ విదేశాంగ సహాయ కార్యదర్శి సర్ అలెగ్జాండర్ కాడగన్ గారును, బ్రిటిషు ఇంపీరియల్ జనరల్ స్టాఫ్ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంటు జనరల్ నైగారును ఈసభలలో పాల్గొనిరి. సంభాషణలు మిత్రభావమున జరిగెను. యుద్ధ నిర్వహణ విషయమునకు సంబంధించిన అన్ని విషయములలోను ముఖ్యముగా హిట్లరు రైటు జర్మనీని పూర్తిగా ఓడించవలసిన ఆవశ్యకత విషయమునను, మరియు జర్మనీవారు యితర దేశములపైకి రాకుండచేయు విషయమునను యిరు పక్షములవారికిని ఏకాభిప్రాయము కలిగెను. యుద్ధానంతర శాంతిస్థాపనవిషయమై ఒకరి అభిప్రాయములు మరియొకరు తెలిసికొనుటవలన ముఖ్యమును ప్రయోజనకరమును అగు విషయములు తెలియవచ్చెను. ఇవి ముందు చర్యగైకొనుటకు పనికివచ్చును. బ్రిటను సోవియటులు సన్నిహితసహకార భావమున వ్యవహరించుటకు మాస్కో సంభాషణలు సాధనభూతములని యిరుపక్షముల వారు దృఢముగా నమ్ముచున్నారు.

కొన్ని వివరములు

చర్చిలు-రూజవెల్టు వాషింగ్టను లో మాట్లాడుకుండగా, బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెను రష్యావచ్చెను. చర్చిలు అట్లాంటిక్ దాటి అమెరికావెళ్లుటయును సెంతరహస్యముగానుంచిరో ఈడెను రష్యావెళ్లు విషయమునుగూడ అంతరహస్యముగానే యుంచిరి. అక్షరాజ్యముల నోడించుటకు గావింపబడు వ్యూహరచనయందు ఈసభ చాలముఖ్యమైనది. ఈడెను గారు జనరల్ చాంకేషేక్ గారి నేవాపతులనుగూడ చూచి మాటలాడిరి. వ్యూహరచన విషయమై నాల్గు గొప్పరాజ్యములవారికి ఏకీభావము కుదిరినది. మాస్కోసంభాషణలు వాషింగ్టను కెప్పటివప్పుడు తెలుపబడుచుండెను. అధినివేశములకు, మిత్రమండలి రాజ్యములకుగూడ అవి తెలుపబడుచుండెను. ఇట్టి సభ జరుగవలెనని జపాను యుద్ధములో ప్రవేశింపకముందే తలపబడెను. జపాను ప్రవేశింపగానే ఈసభజరుగు టత్యవసరమయ్యెను వ్యూహరచన విషయమై మాత్రమేగాక, ఉత్పత్తి, యుద్ధసామగ్రి సప్లయివిషయములగూడ ఏకీభావము కలిగెను. యుద్ధము ముగియువరకు మిత్రమండలి యుద్ధకార్యములనడుపు ఒక కొన్నిలోనే వర్తించుట మాస్కో, వాషింగ్టను సభల ఉద్దేశ్యమై యుండెను యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమై గూడ నాలుగు రాజ్యములవారు ఏకీభావము కలిగియున్నారు. రష్యాలో విశేషముగా అంగబలముకలదు. అమెరికాలో అర్థబలము, యుద్ధసామగ్రి ఉత్పత్తికి అవకాశములు హెచ్చుగాకలవు. ఈరెండు కలసినచో నెవ్వరు మిత్రమండలియెదుట నిలువజాలరు. యుద్ధ నిర్వహణమునకై మిత్రమండలివారికి ఒక యుద్ధ కౌన్సిలుండవలెనని నాల్గు దేశముల వారు గ్రహించియున్నారు. మాస్కోసంభాషణలలో టర్కీయందలి బ్రిటిష్‌రాయబారి, పెహెరనునందలి బ్రిటిష్ రాయబారు లీరువురు చర్చలసమయమున నుండుటవలన మాస్కో సంభాషణ లెన్నివిషయములపై జరిగియుండునో ఊహించు కొనవచ్చును. మధ్యప్రాచ్య స్థితివిషయమై వీరి అభిప్రాయము చాలఉపయోగకరమై యుండును. అని రూటర్ డిప్లొమాటిక్ విలేఖరి వ్రాయుచున్నాడు.

ఈడెనుకు స్టాలిను విందు

లండన్, డిసెంబరు 28:—

ఈడెను మాస్కోలో నుండగా స్టాలిన్ గారు ఈడెను గౌరవార్థము గొప్పవిందు చేసిరి. యుద్ధరంగమునకుగూడ ఈడెనుగారిని తీసికొని వెళ్లి చూపిరి. బహుశః మాస్కో రంగమునకు తీసికొనివెళ్లి చూపియుండిరి.

బ్రిటిష్ ప్రకటనలో విశేషము

లండన్, డిసెంబరు 28:—

బ్రిటిష్-సోవియట్ సమష్టి ప్రకటనలో ఈడెనుగారు అనిలేదు. ఈడెను, స్టాలిన్, మాలటావ్, కలిసి సంభాషించిరిఅని కలదు. ఈడెను ప్రిమిక్రాన్సిలకు గూడ నగుటచే యిదివరకు రైట్ ఆనరబిలు అని వాడుచుండిరి. కాని యిపుడు మొదటిసారి ఈడెను అని ప్రకటనలో పేర్కొనుట విశేషము.

సోవియటు విజయపరంపరలు

మాస్కోకు సన్నిహితమైన ఉపద్రవములొలగెను

నాజీలు 40 మైళ్లకువైగా వెనుకకు నెట్టబడిరి

రష్యనుదాడులు నిలువరింపబడెనని జర్మనుప్రకటన

లండను, డిసెంబరు 28:—

"మాస్కోకును దానియొక్క ఆయుధశాలగా నుండే టులాకును సన్నిహితమైన ఉపద్రవం యిపుడు తొలగిన"దన్నీ మాస్కోరేడియో దిశంబరు 19 నుండి 26 వ తేదీ మధ్యజరిగిన యుద్ధమును విమర్శిస్తూ వ్రకటించెను. శత్రుసేనలు 40 నుండి 60 మైళ్లవరకు నెట్టబడెననియు ఉత్తరరంగంలో ఒలా కోలాంస్కువైపుననూ దక్షిణరంగమున టులాకు నైరృతిగాను సోవియట్లు ముందుకుసాగి కొన్నిస్థలములందు రష్యనుసేనలు శత్రు ఆక్రమిత ప్రదేశాలందు చీల్చుకొనిపోయి యున్నట్లును తెలుపబడెను.

మొజెయిస్కు, మలోయా రోస్లావెట్సు భాగములందు జర్మను ప్రతిఘటన విశేషముగా నుండినప్పటికిని యీ భాగములకు ఉత్తరముగాను దక్షిణముగాను రష్యనులు ముందుకుపోగల్గిన కారణమున అక్కడి జర్మనుల స్థితి అపాయకరమగుటవల్ల జర్మనులు యీ స్థలములనుండి వెనుకకు ఉపసంహరింపవలసివచ్చెను.

నైరృతిప్రాంతమున సోవియటు పురోగమనము

మాస్కో, డిశంబరు 28:—

రాత్రియంతయు అన్నిరంగాలలో యుద్ధంజరిగెనని సోవియటుమధ్యాహ్నప్రకటన తెలుపుచున్నది.

ఆదివారంవెలువడిన సోవియటు అనుబంధప్రకటన యీలాగు తెలిపెను:—

నైరృతిరంగంలో నొకభాగమున శత్రువుతో భీకరముగాపోరాడుచున్న మనసేనలు జయప్రదముగా ముందుకు సాగగల్గి ప్రజానివాసములైన అనేకస్థలాలను ఆక్రమించుకొన్నవి. వారు అనేకలారీలను 50 పెట్టెల మందుగుండును, ఒక మందుగుండు కొఠారిని పట్టుకొనిరి.

"ఇ" అనే గ్రామవాసులు జర్మనులచేత నుండి తీసుకొన్న తుపాకులనే ఉపయోగిస్తూ మనసైనికులతో కలిసి ఫాసిస్టులకు పోరు కొనసగిరి. 52 వ జర్మనుటాంకు డివిజనుయొక్క 63 వ దళము ముస్గరు కమ్మాడర్లను గోల్పోయినట్లును, వారిలో యిద్దరు అపాయకరముగా గాయపడ్డట్లును ఒకడు చనిపోయినట్లును ఒక జర్మనుఖైదు తెలిపెను.

సోవియటు రాత్రిప్రకటన

మాస్కో, డిశంబరు 28:—

సోవియటు రాత్రిప్రకటన యిట్లు తెలుపుచున్నది.

డిసెంబరు 28 వ తేదీని మనసేనలు శత్రువుతో అన్ని రంగాలలో యుద్ధముచేసెను. శత్రువును నెడుర్కొన్న మన సేనలు అనేక చోట్ల ముందుకు పోగలిగి పలుస్థలాలను పట్టుకొనెను.

డిసెంబరు 26 వ తేదీని 8 జర్మను విమానాలు పడగొట్టబడెను. మనవి మూడు నష్టపడెను. మాస్కో సమీపమున 4 జర్మను విమానాలు కూల్చబడెను.

క్యాలినిన్ రంగంలో పురోగమనం

మాస్కో, డిశంబరు 28:—

జనరలు కోనేవు వాయుగత్వమున రష్యనుసేనలు క్యాలినిన్ రంగములో జర్మను సేనలు యింకా వెనుకకు నెట్టుతూనే యున్నవని యుద్ధరంగం నుండి యీవార్త అందిన వార్త తెలుపుచున్నది. రష్యను పురోగమనమును నిలువరించుటకు జర్మనులు ఆక్సిలరీదళాల సైనికులను ఎక్కువగ యుద్ధానికి పంపియున్నారు.

ఒక డివిజనులో 17 నేక 18 వయస్సుగల యువకులే యుండిరి. వారు రష్యనుదాడుల ధాటికి నిలువ లేక ఆయుధాలను పారవేసి భయక్రాంతులై పారిపోయిరి.

జర్మనులు వెనుక పారిపోవుచున్న రోడ్లు పశ్చిమమునను, నైరృతిలోను జర్మనులు వదలిన యుద్ధ సామగ్రి మోటారు బండ్లతో నిండియున్నవి. ఒక గ్రామము సమీపమున అనేక లారీలు పెట్రోలుతో సహా వదలబడియుండెను. ఇంకోగ్రామంవద్ద ఫిరంగుల బురుజు మందుగుండ్లతో సహా దొరికెను. "యన" గ్రామమున మంచిస్థితిలో నుండే 20 మోటారుసైకిళ్లు దొరికెను. మన సైనికులు వాటిపై కూడా శత్రువును వెంటాడిరి.

రష్యను దాడులు నిలువరింపబడెనని జర్మని ప్రకటన

బర్లిన్, డిశంబరు 28:—

మధ్యరంగంలో రష్యనుల బలమైన దాడులు నిలువరింప బడెనని జర్మను ప్రకటన తెలుపుచున్నది.

కెర్చి జలసంధిలో జర్మను బాంబర్లు దెబ్బతీసి మూడు రష్యను రవాణా నౌకలను, ముంచినట్లును, ఒక గన్‌బోటు 4 యితర నావలను నెడగొట్టినట్లును ప్రకటన తెలుపుచున్నది.

తూర్పురంగం దక్షిణప్రాంతమున జర్మను స్థావరాలలో కొన్నిచోట్ల చొచ్చుకొనిపోగల్గిన శత్రుసేనలు మళ్లీ వెనుకకు నెట్టివేయబడెనని జర్మను ప్రకటన తెలుపుచున్నది.

వెక్ ద్వీపరక్షణము

అమెరికా సైన్యముల సాహసకార్యములు

వాషింగటను, డిశంబరు 29:—

14 రోజులుండియు వెక్ అను చిన్న ద్వీపమును అమెరికాసైన్యము తెంత ధైర్యపరాక్రమములతో రక్షించిరో నేడు అమెరికా నౌకాశాఖవారు ప్రకటించుచున్నారు.

ద్వీపమును రక్షించుచుండిన నౌకాసేనలకు నాల్గు విమానములుమాత్రమేయుండెను. వీనితో వారు అధమపక్షము డజను జపాను విమానములను పడగొట్టిరి. 8 డిస్ట్రాయర్లను ఒకక్రూయిజరును, ఒక జలాంతర్గామిని, పెద్దసిరి శత్రు యుద్ధనౌకలను వారు పనికిరాకుండ చేసిరి 400 కంటె తక్కువగానున్న అమెరికాసేన డిసెంబరు 22 తేదీవరకు శత్రువుకు లొంగక పోరాడుచునేయుండిరి. అప్పటికి వారు నిజముమెచ్చరికి కలుగునో తెలియదని సందేహముగా చెప్పుచునేయుండిరి. శత్రువు ద్వీపములోనికి జొరబడెననియు, జపాను వారినావలును, సైనికులను తెచ్చుపవలను యొక్కవగా ద్వీపములో ప్రవేశించుచుండెననియు కడపటివార్తలు తెలిపెను.

మనీలాపై దాడి

మనీలా, డిశంబరు 29:—

జపాను విమానాలు నిన్న ఆదివారం మనీలా నగరముపైని, హార్బరుపైని బాంబులు వేసినవి.

నూతన ప్రపంచ నిర్మాణమున స్త్రీల బాధ్యత

అ. భా. మహిళాసభ కర్తవ్య నిరూపణ

శ్రీమతి విజయలక్ష్మి పండిత ఉద్బోధము

అ. భా. మహిళాసభ 16 వ వార్షిక సమావేశం

(ప్రత్యేక విలేఖరి)

కాకినాడ, డిశంబరు 29:—

నేడిచట అ. భా. మహిళాసభ 16 వ సమావేశము శ్రీమతి విజయలక్ష్మి పండిత అధ్యక్షతను సమావేశమైనది. వారు తమ ఉపన్యాసమున భారతస్వాతంత్ర్యసంరంభమునను, నూతన ప్రపంచనిర్మాణమునను స్త్రీలకర్తవ్య బాధ్యతలను వివరించిరి. అ. భా. మహిళాసభ కేవలము తీర్మానములు జేయుటతో తృప్తి బొందక ప్రతిసంవత్సరమును యేదో ఒక కార్యమును నిర్వహించవలెనని యుద్బోధించిరి.

సభ్యురాండ్రకు ప్రతినిధులకు పిఠాపురం యువరాణిగారు స్వాగతమొసంగిరి.

స్వాగతోపన్యాసము

పిఠాపురం యువరాణిగారు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారికిని, సభాప్రతినిధులకును సభ్యురాండ్రకును స్వాగతమొసగుచు తమకట్టి భాగ్యము లభించినందులకు ఆనందించుచుంటిమనిరి. రాజకీయములందిట్టి సూక్ష్మము ననుసరించుచున్నను అందభిప్రాయభేదములెన్నియున్నను శ్రీమతి విజయలక్ష్మిచేసిన త్యాగము ప్రశంసనీయము.

ప్రపంచము నకిపుడావరించిన యుద్ధవిషాద పరిస్థితి నండి శుభోదయము గల్గునని యు నూతన జాగరకత శాంతియేర్పడునని యు ప్రపంచ వ్యవహారములు పేరుపేరనుకొనుకాలము పోయిందనియు, స్త్రీలు శక్తిగలంతవరకీ సమయమున ముందంజవేసి శాంతిపునర్నిర్మాణానికి తోడ్పడవలెననియు జెప్పిరి.

అ. భా. మహిళోద్యమము మహాప్రపంచోద్యమములో భాగమే. చీనా, రష్యా, బ్రిటను, అమెరికా దేశములలోని స్త్రీలు కష్టముల నెదుర్కొనుచున్నట్లే మన దేశ స్త్రీలను అందుకు సిద్ధపడవలసియుండును.

ఈ దేశమున మహిళోద్యమ మింకను అభివృద్ధియై పురుషునితో బాటు స్త్రీకిని సమానస్థానము లభించవలసి యున్నది. ఈ యుద్యమము కేవలము స్త్రీల సామాన్య స్వత్వముల స్థాపించుటకే యేర్పడినది. ప్రత్యేకాధికారములను గాని, హక్కులను గాని కోరటంలేదు. సాంఘిక, ఆర్థిక వ్యవస్థలలో, ప్రాతినిధ్యములలో ఉద్యోగములలో పురుషునితో బాటు సమానమైన హక్కుకోరుచున్నారు. పైన్యాలో గూడా స్త్రీలకు స్థానంగలదు. ఇతర దేశాలలోనిది గుర్తింపబడినది. స్త్రీ శాంతినే గోరుచున్నను న్యాయ స్వాతంత్ర్య రక్షణకు ఆయుధపాణిగా నవలసియుండును. అదియు శాంతిస్థాపనకే స్త్రీల సంఘానికి యెంతసేవచేసినా యింటిని మరిచిపోలేదు. ఇల్లే ఒక చిన్న ప్రపంచము. అందునుంచియే యెన్నో భాగ్యతలు, కష్టసుఖాలు నేర్చుకోవచ్చు. అందులో పిల్లలను పెంచే బాధ్యత వహిస్తున్నది స్త్రీ. వారి భవిష్యత్తు అంతా చక్కని పౌరులనుగా జేసే బాధ్యత అంతా వారిమీదనే ఉంది. ఎన్నికష్టాలిందులో ఉన్నా యీ పృథివియందు తోడ్పడకతప్పదు. స్త్రీ ఉద్యోగఉద్రతో ప్రపంచమునంతన ఊపగలదు. నిజంగా ఒకవిధంగా సృజనదేవి యనవచ్చు.

ఇపుడు మానవలోకమంతకును గావలసిన సమస్య లుద్భవించినవి. వాని పరిష్కారము గావలసియున్నది. నిరాయుధత్వము, శాంతి, ఆర్థిక పునర్నిర్మాణము, శాస్త్ర విద్యాకళా విషయములందు మానవత్వము ప్రబోధము కావలెను. ఇందు స్త్రీలను పురుషులను కలసి పనిచేయవలసియున్నది. ఇందు స్త్రీలే ప్రాధాన్యము వహింపగలరనియు దమ ఆశయమని చెప్పుచు స్వాగతమొసంగిరి.

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత యీ క్రిందివిధముగా నుపన్యసించిరి:—

మిత్రులారా! నేడు మిమ్ముల నందఱ జూచుభాగ్య మభినందులకు జాలానందమగుచున్నది. మీరు నన్ను అధ్యక్షురాలినిగా నెన్నుకొని నాకీగౌరవ మొసంగినందుకు కృతజ్ఞతను దెల్పుచున్నాను.

మన దేశపు సమస్యలు మన యెదుట బ్రహ్మాండముగా గనుపించుచున్నవి. కాని స్త్రీలమైన మన మెదుర్కొనవలసిన ప్రపంచ సమస్యలు అంతకన్న యెక్కువ మహత్తరముగాను, అధికతర భయోత్పాతముగాను ఉన్నవి.

యుద్ధము నిరామము లేకుండా సాగుచున్నది మన దేశమున కంతకంతకు సమీపించుచున్నది. విశ్వమునందు హింసయు, దుఃఖము కోడిగాసాగుచు అనేక దేశములందలి అసంఖ్యాకమైన సంసారముల రూపు మాపుచున్నవి. నేడు యుద్ధమునందు తగుల్కొనియున్న దేశములలోని ప్రజలందఱకు మనయొక్క సానుభూతిని, సమరసభావమును పంపెదముగాక.

ఈ మహాసభకు విదేశములనుండి, యే ప్రేక్షకులను రాజాలనందులకు చింతించుచున్నాము. ఈ సంవత్సరము ఆహ్వానించిన గౌరవ అతిథులలో నొకరు వీరాబ్రిటిష్ కన్య అనెడి విషయము మీకు బహుశః తెలిసియుండును. ఆమె మన యాహ్వానమును అంగీకరించి యుండెను. ఆమెరచనములవలన మన కామె పరిచితురాలైనది. అట్టి బ్రిటిష్ కన్యను కలిసికొనుటకు మన మెదురుచూచుచున్నాము, "శాంతిప్రియులకు లేఖలు" అనెడి శీర్షికగల ఆమెరచనములు అనేక భారతీయ హృదయముల నాటుకొనెను. కాని ఆంగ్ల భారతముల సమన్వయసంఘము (లైసాన్ కమిటీ) ద్వారాను, మన సిరుటిసభాధ్యక్షురాలి ద్వారాను అన్ని ప్రయత్నములు చేసినప్పటికిని ఆబ్రిటిష్ కన్యకు హిందూదేశము వచ్చుటకు అంగీకార మీయబడలేదు. బ్రిటిష్ కన్య యీ దేశమునకు రాగలిగినచో ఉభయ దేశముల ప్రబలమధ్య మైత్రి యెక్కువగా దృఢపడియుండెడిది.

నేడు మనమధ్య శ్రీమతి కమలాదేవిగారున్నారు. ఆమెదర్శనము గొప్పభాగ్యముగా నెంచుచున్నాను. ఆమె చాలకాలము విదేశములలో సంచారముచేసి మన దేశవిషయమును విదేశీయులకు సమర్థతతో ప్రచారము చేసివచ్చెను. మీ యనుజ్ఞతో ఆమెకు సభాపక్షమున స్వాగత మొసంగుచున్నాను.

అంతర్జాతీయసమస్యలు: యుద్ధము

అంతర్జాతీయ సమస్యల పరిష్కారము యుద్ధముతో గాదనవభిప్రాయమును జెలుపుచు మన మహాసభ ఇప్పటికి పెక్కుసంవత్సరములనుండి తీర్మానములు చేయుచుండెను. కయ్యమునకు మున్నొందు కాలదుర్వ్యు శక్తులకు ఖండించుటలో భారతస్త్రీలు ఏకోన్ముఖులను నావశ్యకతనుగూర్చి ప్రతి మహాసభయందును మన మెలుగెత్తి చాటినాము. అయితే దురదృష్టవశమున మనతీర్మానములు ఎక్కడచేసినామో అక్కడేయుండి అంతగా నుండుకుసాగలేదు. అంతేకాకుండ మన తీర్మానములందలి యంతరార్థమును మన సోదరీమణులలో చాలమంది సరిగా గ్రహించియుండక పోవచ్చును. ఇంతవరకును మనం యుద్ధోత్పాతములనుండి దూరముగా నున్నాము. ప్రత్యక్షముగా మన మంటియుండకయెంతో ప్రాణప్రదవిషయ మైనను గ్రహించుట యెల్లప్పుడు సులభముకాదు. గత సంవత్సరమున యుద్ధస్థితి మారెను. కాని ఇప్పుడు యుద్ధముయొక్క ఆగమనము పూర్వముకన్న హిందూదేశమున కెక్కువ సామీప్యమగుచున్నది. ఈ మహాసభయందు దీనినిగూర్చి మీరుయోచించి భారతస్త్రీలు వాంఛించుదేదో దానిని సందేహమునకు తావులేక భావములో స్పష్టపఱుప గలందులకు నేను మిమ్ములగోరుచున్నాను

యుద్ధములు తెలియకుండా రావు. ఏవో కొన్ని పద్ధతుల తప్పుఫలితములే యుద్ధములగుచున్నవి. ఏవో కొన్ని అర్థికకారణములు తదితర కారణములఫలితమే యుద్ధముగా పరిణమించుచున్నది. ప్రభుత్వములు ఎంతకాలము అట్టిపద్ధతులను తప్పక అవలంబించునో అంతకాలము యుద్ధములు వాటి యాపద్విషాదఫలితముతో కాలానుగుణముగా మరలమరల వచ్చుచుండును.

స్త్రీలు - యుద్ధానంతర పునర్నిర్మాణము

పాశ్చాత్యఖండములలో మన సోదరీమణులు ఈసమస్యలనుగూర్చి తీవ్రముగా నాలోచించుచున్నారు. యుద్ధానంతర ప్రపంచమునందు మానవసంబంధములు, జాతీయ సంబంధములు సమరసమయ్యెడి యంతర్మార్గమును కనుగొనుటకు ఉన్నతాభివృద్ధిగోరుచు స్థలప్రయత్నించుచున్నవి. నేడు ప్రపంచములో బయలుదేరుచున్న గొప్ప కష్టములు యుద్ధానంతరమున ఆ బోవుట్టి నూతనప్రపంచపు ఆకృతి నేర్పరచుటకు తుదకు సహాయపడగలవు నూతనప్రపంచక్రమవిధానములోనే స్త్రీలు పాల్గొనవలెను. ఇదు నిమిత్తము ఏవిధముగా నీసమస్యనుయోచించవలెనో తెలిసికొనుట అవసరము. మన దృష్టిగతమును మనము నేడు నిర్వచనము చేసికొనకపోయినచో రేపటి నిర్మాణకార్యములో పాల్గొనుట సాధ్యపడదు. అంతర్జాతీయ శాంతిస్వాతంత్ర్యార్థ స్త్రీసమితి (The Women's International League for Peace and Freedom) కొలదిమాసములక్రిందట వెలువరించిన ప్రకటనలో వారిదిక్కు నను నీక్రిందివిధముగా వక్కాణించిరి:—

"దౌర్జన్యము హింసను కార్పణ్యపు కసిని పెంచునట్టి గుడుగుడుకుంచుగా నుద్భవించుచున్న దుష్కర్మయుద్ధ మనుచున్నది." "మనజనులకును మనజనులకును, జాతికిని జాతికినగల నూతన వైఖరిమీదను, పరస్పరాధారము గ్రహించుటమీదను, స్వలాభప్రయోజనమును అమితలాభస్వీకరణమును త్యజించుటమీదను" ఆధారపడిన ప్రపంచక్రమముండవలెనని అసమితి వాక్రుచ్చెను. కాని ఇట్టి రచనములు ఫలభరితములగుటకు కార్యరూపమును దాల్చవలెను. జాతీయ యుద్ధములను నిర్మూలించి, ప్రపంచ శాంతిస్థాపనము చేయుటకు యుద్ధకారణములను తొలగింపవలసియుండును. ఒకదేశము రెండవదేశముపై నావహించుటయు, ఒకజాతి మరియొకజాతిని స్వలాభమునకు వినియోగించుటయు అంతమొందుటవలననే యుద్ధములు నిర్మూలింపబడగలవు. ప్రపంచములో ఆయుధనిసర్జనము జరుగుటకును న్యాయమైన రాజకీయ ఆర్థిక క్రమమును స్థాపించుటకై శాంతియుతముగా యత్నించుటకును స్త్రీల సంస్థలు తమ శక్తిని వినియోగించవలెను.

అహింస

పెక్కు సంవత్సరములనుండి శాంతి స్వాతంత్ర్యార్థ స్త్రీలసమితిలో సభ్యురాలుగా నున్నాను. ఇండియన్ నేషనల్ కాంగ్రెసుయొక్క ప్రకటితసిద్ధాంతము అహింస; అట్టి సిద్ధాంతము గల కాంగ్రెసునకు నేను చెందియుండుట గూడ గౌరవముగా నెంచుదును. అహింసాసిద్ధాంతము విమర్శకమునకును అతిక్షేపణమునకును గురియైయున్నప్పటికిని ప్రపంచము స్వతంత్రముగా వినాశమై మూఢత్వమునకు తిరుగక పోవుచోతుదకు, అహింసాసిద్ధాంతము నంగీకరింపవలెనని విశ్వసించునట్టి ఆలోచనాపరులైన పురుషులు స్త్రీలు ప్రపంచమునందంతటను పెచ్చుపెరుగుచున్న సంఖ్యగాగలరు. స్త్రీలమైన మనపై ప్రత్యేకబాధ్యత గలదు. మనంతట మనము నిర్మాణశక్తులకు దోహదమొసగవలెనో వినాశశక్తులకు బలమొసగవలెనో మనము నిశ్చయించుకొనవలెను. తృప్తిపడుచు నక్రమములుపట్టల్ల యుద్ధములకు తావొసంగు బృందముతో మనము చేరబోదుమా? కేవలము ఇతరస్త్రీల పుత్రులను సంహరించుటకును ఆత్మఖండితమై చేబూనిన పద్ధతి నద్ధరించుటకు దోహదపడుటకును మన మన పుత్రులను కనవలెనా? లేదా మానవజీవితము మానవస్వాతంత్ర్యము వానికర్హమైన గౌరవమెచ్చట పొందునో, అభివృద్ధియు రక్షణయు ఎచ్చట ప్రతివ్యక్తిహస్తగతమై యుండునో, అటువంటి నూత్న ధైర్యప్రపంచము కావలయునని మనము ఐక్యకంఠముతో చాటవలెనా? ఏదో ఒకటి మనము నిశ్చయించుకొనవలసియున్నది. స్త్రీలకొఱకే కాదు, మానవకోటి కంతకును నందు భవిష్యత్తునేటి స్త్రీలు ఎట్లుగా చేయుదురో అదే అసలు. ఈ విషయమును మనము తేలికగా చూడకుండుటగాక.

భారతస్వాతంత్ర్యము

ఓపికపట్టి విన్నట్లయితే మనవిచేసెదను. మన స్వదేశంలోనే పరిస్థితులకేసి ఒకక్షణము మీ దృష్టిని ప్రసరింపజేయ గోరుదును. ప్రజారాజ్యతత్వమునకును (డెమొక్రసీ) చిన్నజాతుల స్వేచ్ఛాంగీకారమును బ్రిటను దేశము పోరాడుచు భారతదేశమునకు స్వాతంత్ర్యమును నిరాకరించుచున్నది. భారతప్రజలు ఫాసిస్టుజాతులకు తమ ప్రాతిమాల్యమును ప్రకటించియుండిరి; ప్రపంచమునందలి అభివృద్ధిజాయక శక్తులయెడల సానుభూతిని ప్రకటించియుండిరి; అట్టితెరి సమానప్రతిపతిమీద తప్ప ఏనిజమైన సహకారమైనను ఎట్లుండగలదు? ఇండియాలో బ్రిటిష్ పరిపాలనాధికార స్వభావము బ్రిటనుయొక్క సమరోద్దేశ ప్రకటనములకు విరుద్ధముగా నున్నది. భారతదేశమునకు స్వాతంత్ర్యము హక్కుగా నిర్ణయింపబడకపోయిన ట్లయితే భారతప్రజలెట్లు యితరజాతుల స్వాతంత్ర్యమునకు పోరాడగలరు? స్వేచ్ఛాకృత ప్రపంచసమాజంలో స్వేచ్ఛగల ప్రజల సహకారముపై నూతన ప్రపంచ నిర్మాణము కావలెనని గుర్తింపబడక పోయినట్లయితే అభివృద్ధి గోరుచున్నదనబడే ప్రభుత్వములవల్ల తూడా నిజమగుమార్పుల ప్రయోజనము లేదు మనల నెదుర్కొను ప్రశ్న లిదియే నిజముగా చూస్తే మనలను ధిక్కరించేదేదో అదే విశ్వమంతయు బ్రహ్మాండమైన ప్రశ్నగా నున్నది. మనము దీనికి సమాధానమును, కనుగొనవలెను.

అ. భా. మహిళా సభ కర్తవ్యము

మనము చేయుచున్న పనేమో మన మిపుడు చూతము. ఈమహాసభ పోయినవత్సర కాలములో క్రమక్రమాభివృద్ధిచెందినది. నా దృష్టికవకాశము. దాని ప్రయోజనము గ్రహించుటకును జీవిత వృత్తులన్నిటిలోనికి స్త్రీలను రాబించుటకును ఆకళింక ప్రయత్నముండినది. అయితే, అది జీవసంస్థగా నుండునట్లయితే, పలుకుబడి గలదై భారత స్త్రీల ప్రాతినిధ్యమును నిజముగా వహింప గలిగినట్లయితే, యీకను మన కృష్ట్యవకాశమును విశాల పరచుటకును, స్త్రీల నిమిత్తము పనిచేయుచున్న మంచి అభివృద్ధిని కోరునట్టి యితర సంస్థలతో శక్తులను చేర్చుటకును, మహత్తరమైన ప్రయత్నము చేయవలసి యున్నది. మన దృష్టికూడ ఎక్కువ విపులము కావలెను. ఈసభ పాక్షిక రాజకీయముల లోనికి దిగకుండ నుండుటకు నేను కోరుచున్నప్పటికిని వర్తమాన రాజకీయాలోచనమునుండి ఒక బృందముగాని, సంస్థగాని విడివడి దూరముగా నిలబడగలుగునట్టి దినములు గతించిన వని నేను నమ్ముదును. కాబట్టి సంకుచిత పాక్షిక రాజకీయములకును, మనల నెదుర్కొను చున్న జాతీయతకు సంబంధించిన పెద్దపెద్ద సారాంశములకును మధ్యగల భేదమును మన మర్థము చేసికొనవలెను. వ్యక్తి సాతంత్ర్యము దేశ స్వాతంత్ర్యము అంతయు గల స్వాతంత్ర్యమునకై పని చేయుచున్నట్టి అభివృద్ధిదాయక సర్వోద్యమములతోను మనసభ మైత్రి పొందవలెను.

స్త్రీల హక్కులు

వివిధ బృందముల స్త్రీలతో సాహచర్యములు కలుగుట నా భాగ్యమైనది. వారిలో అనేకులు రెండు కారణములవల్ల మనతో కలిసిపనిచేయలే మని చెప్పినారు. మొదటిది, మన దృష్టి బాదీ కృతమైనదని వారు యోచింతురు; రెండవది స్త్రీ సమస్యల గురించియే అతివ్యాప్తిగా నొక్కి చెప్పుచున్నారనియు, మానవజీవితానుండు స్త్రీని యెదుర్కొనుచున్న కష్టముల గూర్చి చాలినంతగా నొక్కిచెప్పుట లేదనియు వారనుకొనిరి

ఈ యాక్షేపణలందు కొంత సత్యము గలదు. ప్రథమ పర్యాయముగా నేడు స్త్రీ ఒక వ్యక్తిపరంగా తాను ప్రపంచమును వీక్షించుచున్నది. ఆమె సమస్యలు సంఘముయొక్క సమస్యలు. చట్టసంబంధమైనట్టియు, పౌరసత్వమైనట్టియు ఆర్థిక సంబంధమైనట్టియు హక్కులు మనకింకను నిరాకరింపబడినవి. అట్టి స్త్రీల హక్కుల సంబంధమగు యావత్తు ప్రశ్నయు సాంఘిక సమస్యతో ఎక్కువ సన్నిహితముగా లంకెవేయబడియున్నదనియు అదికూడ తిరుగ మహత్తర రాజకీయసమస్యలో నొక భాగముగనున్నదనియు మనము మరువకూడదు. మనము మన కృషిని ఈదృష్టిగమనించి నేరక పోయినట్లయితే అధికసంఖ్యాకమైన స్త్రీలు తమ కొసంగబడు ఏ యుధిక యనకాశములను ప్రయోజనకరముగా చేసికొనెడి స్థితిలో నుండరు.

కార్యక్రమ ప్రాముఖ్యము

ఇంతవఱకు పెక్కుతీర్మానములను ఆమోదించు నలవాటుపడియున్నాము. అనేకసమస్యలనుగూర్చి మనము యత్నించినాము పెక్కువిషయములందు కొంత విజయప్రమాణము నందినప్పటికిని అనేక విషయములు తప్పనిసరిగా మందగతి నొందినవి. ప్రతిసంస్థయు ఒకటిరెండు సమస్యలనే తీసికొన్నట్లయితే మనము ఎక్కువ త్వరితముగా చాలదూరము ముందుకు పోగలమని నేనెప్పుడను అనుకొంటిని. వివిధ విషయము లనేకముగా తీసికొని కృషి చేయుటకు బదులుగా ఈ సంవత్సరమందు ప్రత్యేక ప్రాముఖ్యముగల వానిపైనే మనదృష్టిని కేంద్రీకరించి వాటి నెంతవఱకు కార్యాచరణములో పెట్టగలమో చూడవలెనని నేను మఱియొకసారి సూచన చేయ సాహసించుచున్నాను. మన వార్షికమహాసభయొక్క నిశ్చేతనకండి విస్తృతక్రమమగు తీర్మానముల భాగము తీసివైచిన యెడల బహుశః అట్టిలోపిక ఆకర్షణము లేదై యుండును. అయినను మనము మిక్కిలి విస్తారముగా పనిచేయుగలుగుదుమని నాకు నిశ్చయము గలదు. ఇంతవఱకు గత కాలమునందు నిరక్షరాస్యతను తొలగించుటకు కృషిచేసినాము. మన ఫలితములు లెక్కలోనికి రానంతవిస్తారముగా యీశాఖ ఉన్నది. కనిష్ఠమొక్క సంవత్సరము ప్రతి రాష్ట్రములోను మన కార్యక్రమములో ఇదొక పెద్దపట్టుగా నెంచి కేంద్రీకరింపగల్గిన యెడల మనము అనకూలఫలితముల బడయగలము సభ బయల్దేరదీసిన నిరక్షరాస్యతపని మూకఉమ్మడిగా పనిచేసినచో అభివృద్ధిగోరు యితర బృందములనుండి వెంటనే ప్రత్యుత్తరమును పుట్టింప జేయుదుము. పొలములదును, కాఖానాలందును ఉన్న పనివారలతోను గ్రామములతోను, ఎక్కువ సంబంధములను ప్రతిష్ఠింప తోడ్పడుదుము, సభాదర్శములందు స్త్రీల ప్రబోధమొకటి వారి స్వంత బాధ్యతల గుర్తింపు జ్ఞానోదయము కల్గించుట గూడ సభోద్దేశము.

గ్రామపునర్నిర్మాణము

నిదర్శనముగానుండు ఆదర్శగ్రామవివరమై మనకొక ప్రణాళిక గలదు. ఈభావము బాగానే ఉన్నది. కాని మన మెదుర్కొనవలసిన కష్టము లనేకముగా నున్నవి. దీని నిర్మాణమునందు పాల్గొనువారు తీవ్రదృష్టితో నుండవలెను. ఉత్తముగా కార్యము జరగవలెనన్న గ్రామములో నివసించుచుట్టి యాపత్కాల ప్రచారకులు తర్ఫీదు నొందినవారు మనకు కావలయును. అట్టివైనను నిజమైన ప్రాణస్ఫురగల దేమైనను చేయగలమని నాకు నమ్మకములేదు అయితే దీని యందు స్మృతి దీపింపజేయుటకు మార్గము తోడ్పడగలము. గ్రామనిర్మాణప్రణాళికలో అక్షరాస్యత వైద్యసహాయము మొదలగునవి కాక గృహపరిశ్రమలు సహకారసంస్థలు అర్హమైన దృష్టిగలవగుటకు కోరుదును వాటి ప్రాధాన్యత యింతకంటె బలముగా నొక్కి చెప్పబడలేదు. వ్యవసాయము ప్రాధాన్యముగాగల యీదేశమునకు గృహపరిశ్రమ ప్రాణపదమైన ఆగత్యము గలుగుచున్నది. కాని అది (కాఖానాలో) పరిశ్రమతో పోటీగా నుండగూడదు. గ్రామఆర్థికసమస్యను పరిష్కరించుటకు తోడ్పడునట్టి అనుబంధపు శక్తిగా నుండవలెను. చీనాదేశములో సహకారసంస్థలద్వారా చేయబడినపని దేశజాతీయజీవితమున కెంత దోహదమై ప్రశస్తమయ్యెనో దృష్టాంతముగా నున్నది. కాబట్టి మన గ్రామనిర్మాణమును సాగించుటలో ఈ రెండువిషయములను మనము జ్ఞప్తియందుంచుకొనవలెను.

హిందూ చట్టసంఘముయొక్క సిఫార్సులపైని యీసభ యిదివరలోనే తమ యభిప్రాయములను స్పష్టపఱచెను. వాటిలోవను గుర్తించి వంశపారంపర్య హక్కుచట్టమును క్రమపరచి రచించుకార్యమునకు సంతోషించుచున్నాము. విడిముక్కలుగా చట్టములుచేయుట విలువలేదని మనము మరువకూడదు. పురుషునకును స్త్రీకిని మధ్య సమాన ప్రతిపత్తిగల సిద్ధాంతములపై నాధారపడునట్లుగా యావత్తు హిందూ న్యాయశాస్త్రమును తొందరగా క్రమాన్వయకరణము చేయబడవలెననియు మనము మరువకూడదు.

నా మిత్రులారా, కడపటగా మీకు నేనొక మనవిచేయుదును. మనమనములలో దూరియున్న ద్వేషమును, అసమానమును తొలగించుటకు మీచేతనైనంతచేయండి. ఇట్టి దుస్థితి మనము గుర్తించియుండుటమి. మన రాష్ట్రశాఖలు భిన్నదృక్పథములనుండి యీ విషయమును చర్చించినవి. కాని ఎక్కువ శుభకరవాతావరణమును కలిగించుటకు మన మేమియు జేయలేదు.

సంఘములమధ్య సౌమ్యత పునరుద్ధరించుటకు సభాపక్షమున శిక్షితయుతప్రయత్నము వల్ల శాశ్వతఫలితము లొందగలమని నాకు నిశ్చయమగుచున్నది. మనయందరిది భారతదేశము. చానిమహత్తు ప్రతికూలము, ప్రతిమతము అరించి యిచ్చిన విజ్ఞానఫలితము. దానియొక్క ప్రాచీనయశస్సును నేటి పతన స్థితిలో దేశమాత బిడ్డలచేతల ఫలితమే. ఇతరపనలేవో ఉన్నవని మనము బాధ్యత నుండి తప్పించుకొనరాదు. మన మెనరించిన కార్యములో గొంత విలువగలదిగా నుండవచ్చును. కాని ఏకొలదిగనైనను మనము భారతదేశ సంక్షేభావమునకు తోడ్పడగల్గినచో మనయుగానికి వ్యర్థముకాదు.

మలేరియా, విషజ్వరము, తేలు విషారుచులేకుండ తదితర వ్యాధులవలన మీకు బాధకలిగి, స్వస్థతకొంతకలిగినతర్వాత సంపూర్ణారోగ్యము బడసి, గోల్పోయినబలమును, ఉత్సాహము పంపొందించుటకుగాను వాటర్‌బరీస్ కాంపౌండు అద్భుతశక్తి చౌకమని మీరు జ్ఞప్తియందుంచుకొనవలెను.

వాటర్‌బరీస్ కాంపౌండులో లోహము, క్షారము, కూర్చు, టింక్చరు, బలము, కటుత్వము, పటుత్వము చేకూర్చు మూలపదార్థములు గలవు. శరీరమున కంతకు బలము మొదలగును. దేహదార్ఢ్యము బడయుటకు తోడ్పడును.

శరీర వాటర్‌బరీస్ కాంపౌండు వేసిన వెంటనే ప్రారంభించుము. శీఘ్ర ఆరోగ్య, పుష్టి ఊపిరి కలుగుచుండుట. రెండు సైజులు 8 ఔ. 16 ఔ. సీసాలు.

వాటర్ బరీస్
కాంపౌండు
దేహదార్ఢ్యమునకు

మీ కేసరిని క్వేకర్ ఓట్సుతో

మిక్కిలి పోషణప్రదముగాను
మిక్కిలి రుచిగాను
చేసుకొనుడు.



"క్వేకర్ ఓట్సు" మంచి శీతోష్ణస్థితి గల, సారవంతమైన కెనడాభూములలో పెరిగిన ఓట్లధాన్యమునుంచి తయారుచేయబడినవి.

మీ కేసరిని మామూలుగా నుజి లేక రవ్వకు బదులుగా క్వేకర్ ఓట్సును ఉపయోగించి తయారుచేసుకొనుడు. దాని కమ్మనివాసనకు, మంచిరుచికి మీరు ఆశ్చర్యపోవుదురు. అంతేగాక అది పుష్టికరమైనది. క్వేకర్ ఓట్సులో బలమునకు, దృఢముగా పెరుగుటకు,—ఆరోగ్యమునకు, బలమునకు వలయుపదార్థములన్నియు గలవు.

క్వేకర్ ఓట్సులో తియామిన్ (విటమిన్ బి-1) పుష్కలముగా గలదు. ఈ విలువైన విటమిన్ ఆహారము నరములను బలపర్చి, సత్తువను కలుగజేసి, తీర్ణశక్తిని సరిజేయును. మంచి ఆరోగ్యమునకు ఇది ప్రతిదినము అవసరమైనది.

క్వేకర్ ఓట్సు రుచికరమైనది. దానిని మీకుటుంబమునకందరికి ఇమ్ము. దానిని సులభముగా పలువిధములుగా తయారుచేయవచ్చును. అన్నికులముల ఆహారపద్ధతులను సరించి చేసిన శ్రేష్టమైన శాకాహారము. దీనిచే ఒక డబ్బానుకొని మంచి ఆరోగ్యమును పొందుడు.



"క్వేకర్ ఓట్సు" పూర్తిగా తయారగువరకును చేతులతో తాకబడదు.

NOB

క్వేకర్ ఓట్సు

పదివేలరూపాయల గడియారాలు బొత్తిగా ఉచితం!

వెంట్రుకలు ఇక యెప్పటికినీ మొలవవు

"జోహారే హుస్నీ" అనే మా ప్రసిద్ధమైన అసలుమందును రాయటంచేత ఎక్కడివెంట్రుకలైనాసరే ఏప్రకారమైన బాధలేకుండా ఎల్లప్పటికీ రాలిపోతాయి. ఇక బ్రతికివున్నంతవరకూ మళ్లీ అచోటు వెంట్రుక లెప్పుడూ మొలవవు. ఆ చోటు పట్టులాగు మెత్తగా, మృగుపుగా, అందంగా వుంటుంది. మూల్యం ప్రతి సీసా రు. 1-15-0, పోస్టుఖర్చులు వేరు. ప్రత్యేక సీసా కొనేవారికి ఒక ఫ్యాన్సీ మ్యూట్ రిస్టువాచీనీ, వకతులం కెమికల్ బంగారాన్నీ ఉచితంగా బహుమతిచేస్తాము.

అనలైన నల్లతైలము: సెం 1 రు.

తెల్లటి వెంట్రుకలు ఒక్కపెట్టున నల్లగా మారిపోతాయి. తరువాత మళ్లీ ఎల్లప్పటికీ నల్లవెంట్రుకలే మొలుస్తుంటాయి. తలను చల్లబరుస్తుంది. వెల సీసా 1-8 రు. 1-15-0, పోస్టుఖర్చులు వేరు. ప్రత్యేక సీసాను కొనేవారికి వక ఫ్యాన్సీ మ్యూట్ రిస్టువాచీ, వకతులం కెమికలు బంగారం ఉచితంగా బహుమతి ఇవ్వబడుతాయి.

నలుపుకూడా తెలుపుగా తిరుగుతుంది:

మీ శరీరంగాని లేక ముఖంగాని నల్లపడినట్లయితే ఈమందును ఉపయోగించి చూడండి. దీనివల్ల ముఖంమీది పొక్కులు, నల్లటిమచ్చలు నశించి చర్మపురంగు పుష్పంలాగ మారిపోతుంది. మా ఈ "ప్యారిస్ సుందరి" అనుభవసిద్ధమైన ఔషధము. సీసా 1-కి రు 1-15-0 లు. పోస్టుఖర్చులు వేరు. ప్రత్యేక సీసాను కొనేవారికి ఒక ఫ్యాన్సీ మ్యూట్ రిస్టువాచీ, ఒకతులం కెమికలు బంగారము ఉచితము.

నోటు:—ఒకేసారి మూడుసీసాలను తెప్పించుకొనేవారికి, పోస్టుఖర్చులు వేరే ఇవ్వనక్కరలేదు. వెల మూడుసీసాలు రు. 5-0-0 మాత్రమే. అంతేగాక మూడు ఫ్యాన్సీ మ్యూట్ రిస్టువాచీలున్నూ, మూడుతులాల కెమికలుబంగారమున్నూ ఉచితంగా పంపుతాము. ఈ బంగారము గీటురాతిమీద రాస్తే అసలైన బంగారపురంగును ఇస్తుంది. అసలు బంగారంలాగు దీనినీ సాగకొట్టవచ్చు, కరిగించవచ్చు. దీనితో అన్నిరకాలసామ్యలూ తయారుచేయించుకొనవచ్చును. పంపిన వస్తువు పసందుకాకపోతే మూల్యం వాపసుచేయబడుతుంది. 9 (2-146)

HIMALAYA OUSHADHALAYA (A. Pt. M.) AMRITSAR.

హిందీప్రచార ప్రదర్శనం

—(*)—

డా॥ రాధాకుముద ముఖర్జీగారి ఉపన్యాసం

మదరాసు, డిశంబరు 28:—

మాంబళం దక్షిణభారత హిందీప్రచార సభయందు నేడు 11 గం. శ్రీ రాధాకుముద ముఖర్జీ గారు హిందీప్రదర్శనమును తెరచిరి.

శ్రీ మోటూరు సత్యనారాయణగారు డా॥ రాధాకుముదముఖర్జీగారికి స్వాగత మొసంగుచు భారతఇతిహాసం పఠించేవారందరికి పేరు చిరపరిచితులనియు, హిందీప్రదర్శనమునందు హిందీసాహిత్యము, వ్యాప్తి నిగూర్చిన వివరములన్ని లోకులకు తెలుపుటకే వుద్దేశింపబడినదనియు, దానిని డా॥ ముఖర్జీ గారు తెరచెదరనియు తెలిపిరి.

శ్రీ పతిపంతుగారు ప్రదర్శనంగూర్చి తెల్పుచు, అందు అనేక గ్రంథములేకాక వ్యంగ్యచిత్రములు, హిందీనిగూర్చి తెలుపు అనేకవిషయము లున్నవనియు తెలిపిరి. ఇంకోవత్సరం జరుగగలదనియు, ప్రదర్శనం స్థిరంగా నుండునట్లు చేయాలనిరి.

డా॥ ముఖర్జీ గారు తమకు హిందీ బాగా రాదనియు, అయినా మంత్రి సత్యనారాయణగారి ఉత్తరువు ప్రకారం హిందీలో మాట్లాడుతున్నానియు, హిందీ భారతదేశమున కంతకు యేకభాషకావాలనే సిద్ధాంతమును తాముంగీకరించుచున్నామనియు తెలిపిరి. భాషకు భావంప్రధానం. భాషాప్రచారం యెక్కువజేయువారు భావానికి కూడ ప్రాధాన్యత యివ్వాలి. రెండింటికి అభివృద్ధి యుండాలి. భాషాభావం రెండు సంస్కారంపొంది అభివృద్ధి చెందితేనే ప్రజలలో జాతీయభావం ఎక్కువకాగలదు. వైదిక భాష ఆత్మకు సంబంధించిన భాషవేరు, లౌకికభాషవేరు. తులసీరామాయణం భారతంలౌకికభాషలో వ్రాయబడినవి. వేదములు వైదిక, ఆత్మ భాషలో వ్రాయబడినవి. హిందీలో అదిని కొద్ది పుస్తకములే అనువాదం చేయబడినవి. అట్టి పుస్తకములు వృద్ధిచేసి, భక్తియెక్కువచేస్తే దానిద్వారాభక్తియెక్కువగును. శక్తిద్వారా ఉత్సాహం యెక్కువగునని రి. ప్రదర్శనం తెరుచుటకు మిగులఆనందించుచున్నానని రి

దేవదూత విద్యార్థిగారు వందనము లర్పించుచు, హిందీప్రచార సభాభావము మాత్రమే ప్రచారం చేయలేదనియు, భారతస్వతంత్రభావం కూడా ప్రచారం చేయుచున్నారనియు తెలిపిరి.

వెండి బంగారు ధరలు

చెన్నపురి, డిసంబరు 29:—

సవరను 1-8 (లోకుధర)	32-1-0
సవరను 1-8 (దిల్లరధర)	32-2-0
మింటుబార్ గోల్డు తు॥ 1-8 (రెడి)	46 6 0
,, ,, (వా)	46-8 0
గోల్డుమూసా తులము 1-8	46-0-0
సీసు వెండి తులము 100-8 (రెడి)	70-0-0
వెండి ,, (వాయి)	64-9-0
వెండి తులం 1-8	0-11-0

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 29

(131 పౌ॥ బా॥ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
పచ్చికాయ ఆఫీసురకం	32-4-0 33-0-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు Ke & 1-8)	
బెల చెక్కురకం	65-0-0
కోటరీ	65-0-0 66-0-0
ఎక్సుపెల్లర్	67-9-0
కొంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులది బెల	కొలంబో 33-8-0 34-0-0
అముదము (బిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు	
ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	30-0-0

చక్కెర ధరలు

ప్యారీ	స్టాకులేదు
కాన్పూరు	32-10-9 32-12-9
ఉయ్యూరు	స్టాకులేదు
సామర్లకోట	32-14-9

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, డిసెంబరు 29:—

ఎల్లో షీట్ షీట్స్ ఇ. సి. సి.	20 × 40
,, ,, (లాదువ)	380-0-0
రాగిరేకులు	20 × 40 (లాదువ) 475-0-0

కీ॥ శే॥ తేకుమళ్ల రాజగోపాల రావుగారు

స్మారకస్తంభ ప్రతిష్ఠ

చెన్నపురి, డిసంబరు 26:—

నిన్న సాయంకాలము తాంబరమునందలి చెన్నపురి క్రైస్తవకళాశాల సమీపమున కీ॥ శే॥ తేకుమళ్ల రాజగోపాలరావు పంతులుగారి జ్ఞాపకచిహ్నముగ నిర్మించబడిన స్తంభమును శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు పంతులు ఎం. ఏ. గారు బహిరంగ పరచిరి.

మాజీ పార్లమెంటరీ కార్యదర్శి బి. యస్. మూర్తిగారు సభాధ్యక్షత వహించిరి.

బరోడా సంస్థాన గ్రంథాలయాధికారి యగు శ్రీ వాక్నీస్ గారు, చెన్నపురి విశ్వకళా పరిషన్గ్రంథాలయాధికారి యగు శ్రీ ఎస్. ఆర్. రంగనాథన్ గారు, మా జీపార్లమెంటరీ కార్యదర్శిగారగు శ్రీ మాగంటిబాబినీడు గారు మున్నగు వారాశేకులు సభకు దయచేసిరి.

శ్రీ వి. యల్. శాస్త్రిగారు స్తంభమును బహిరంగపరచవలసినదిగ శ్రీ హరిసర్వోత్తమరావుగారిని కోరిరి.

శ్రీ హరిసర్వోత్తమరావు గారు కీ॥ శే॥ రాజగోపాలరావుగారు తెలుగు విజ్ఞానమునకు చేసిన సేవ అనంతమైనదనియు, వారి జీవితము భావిపనియక పరిశోధనలకును, భారతదేశముయొక్క అతిప్రాచీనకాలపు చరిత్రపరిశోధనకును వినియోగించబడిన దనియు, వయోజన విద్యావిషయమున వారు 'అర్క' పత్రికను స్థాపించియు, ఆహారశాస్త్రము, వివాహగయానము మొదలగు గ్రంథములను రచించియు, ప్రకృతిశాస్త్రవిజ్ఞాన మహాసభను స్థాపించియు, యింకను అనేక విధములను వాటుపడిరనియు, ఇట్టి ఉన్నత విజ్ఞానవంతునకు, యిట్టి ప్రజాభివృద్ధి ఉద్యమహితైషికి స్మారకచిహ్నముగ ఒక స్తంభమును నిర్మించుట ముదావహమనియు పలికిరి

పిమ్మట స్మారకస్తంభము బహిర్గతమొనర్చబడెను. దానిపై "అక్ష యోగీంద్రుడును, భాషాతత్వవిశారదులును, ప్రాచ్యదేశీయ విజ్ఞానధనులును అగు కీ॥ శే॥ తేకుమళ్ల రాజగోపాలరావుగారి స్మారక చిహ్నముగ ఈ స్తంభము నెలకొల్పబడినది" అను నక్షరములు చెక్కబడి యుండెను.

శ్రీ బి. యస్. మూర్తిగారు స్తంభమును మామిడిమండలతోను పూలతోను అలంకరించి తమ అధ్యక్షోపన్యాసమును గానించుచు నిట్లు చెప్పిరి. ఈ శతాబ్దమునందలి దక్షిణ భారతదేశపు విజ్ఞానధనులలో కీ॥ శే॥ రాజగోపాలరావుగారు ఉన్నత స్థానమును వహింతురు. దక్షిణదేశపు భాషాఛందస్సులో వారిని మించినవారు లేరు. ట్యూటోనిక్ భాషలకును భారతదేశపు దాక్షిణాత్య భాషలకును సన్నిహిత సంబంధము గలదని వారు రుజువుచేసిరి. చెన్నపురి విశ్వకళాపరిషత్తు తరపున వారు డెబ్బాక్కలోని కోపెన్ హేగన్ నగరమున 1936 లో జరిగిన ప్రపంచ భాషా తత్వవేత్త మహాసభకు ప్రతినిధిగ పంపబడిరి. ఇట్లే అనేక ఓరియంటల్ కాన్ఫరెన్సులకును వారు చెన్నపురి విశ్వకళాపరిషత్తు ప్రతినిధిగ నేగి యుండిరి.

తెలుగువారు మధ్య-ఆసియా ప్రాంతముల నుండి నేపాళదేశముగుండ, ఈ దేశమునకు వచ్చిరనియు, వారు గాడ్లు అనబడు కోయవారిలో నొక శాఖవారనియు; 'తెలింగం' అను దేవుని వారు పూజించుచుండిరనియు; ఈకారణమున మనభాషకు తెలుగుభాష యను పేరు వచ్చినదనియు కీ॥ శే॥ రాజగోపాలరావుగారు తమ పరిశోధనలయందు కనిపెట్టిరి.

వారిరచనలు తెలుగు వాఙ్మయమునన్న తస్థానము నాక్రమించినవి. వారిఉపన్యాసములు విన్న వారెల్లరును ఆంధ్రత్వముతో నిండిపోవుచుండిరి.

పిమ్మట శ్రీ నగరం వేణుగోపాలనాయకు బి. ఏ, ఎల్. టి. గారు వందనములను సమర్పించిరి.

పుంగనూరులో

ధాన్యపు లూటీలు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, డిసంబర్ 27:—

నిన్నటిరోజు పుంగనూరువద్ద ధాన్యపు బండ్లు పలమనేరి సంతకు వచ్చుచుండెగా నుండగీండ్లు ఆబండ్లలోని ధాన్యపు బస్తాలను లూటీచేసి తీసుకొని వెళ్లినట్లు సమాచారము తెలిసినది. దానిమీద జిల్లాకలెక్టరువారు, పోలీసు సూపరింటెండెంటుగారును కొంతి రిజర్వుపోలీసు దళముతో నచ్చటికివెళ్లి తగు బందోబస్తుచేసి వచ్చినట్లున్ను, పోలీసుదళము మాత్ర మచ్చటనే యుంటున్నారనిన్ని తెలియుచున్నది.

మరియు పలమనేరి సంతలో కూడ నిన్న కొద్దిగా గలభా జరిగినట్లు తెలియుచున్నది.

హరిజనాభ్యుదయం

హరిజన సేవకులకు సమ్మానం

చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవం

మదరాసు హరిజనులకడగండ్లు-కార్పొరేషను విధి

చెన్నపురి, డిశంబర్ 27:—

చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవములో నీవదినము హరిజనాభ్యుదయమునకు వినియోగించబడింది. ఉదయం గా॥ సాంబమూర్తి, బి. ఎస్. మూర్తి మున్నగువారు హరిజనవాడలను పోయి చూచివచ్చిరి. మధ్యాహ్నం ఒంటిగంట మొదలు ఆరుగంటలవరకు బ్రహ్మాండమైన సభ జరిగింది. శ్రీ బుద్ధి సుందరరామశాస్త్రిగారు హరిజనుల దీనస్థితిని కండ్లకు గట్టేటట్లు వర్ణిస్తూ పద్యాలు చదివారు.

మదరాసు హరిజనుల కడగండ్లు

మధ్యాహ్నంసభకు శ్రీ వేములకూర్మయ్యగారధ్యక్షతవహించారు. సభాప్రారంభకులైన శ్రీపిఠాపురంమహారాజావారికి బోయి భీమన్నగారు చెన్నపురి ఆంధ్రహరిజనులతరపున ఇవ్వబడిన సమ్మానపత్రమును సమర్పించిరి. మద్రాసుమహాపట్టణంలోవున్న సుమారు 50 వేల మంది హరిజనులు చర్మకారకవృత్తియందు నగరపారిశుద్ధ్య వృత్తియందును నిమగ్నులై ఉన్నారనియు, వీరందరు నివసించు ఇండ్లు మనుష్యమాత్రులు నివసించేందుకు యోగ్యములు గావనియు, వారిపిల్లలకు చదువు, ఆరోగ్యవసతులు అవసరమనియు పాహుకార్లు దుండగములనుండి వారిని తొలగించవలసినదిగను అందు తెలుపబడింది.

శ్రీ పిఠాపురం మహారాజావారు సభకు ప్రారంభిస్తూ కార్పొరేషనువారు హరిజనుల కష్టనిష్ఠురములు తొలగించ హెచ్చు శ్రద్ధ గన పరచవలెననియు హరిజనులకు ఆలయప్రవేశముండవలెననియు స్వసంఘాభివృద్ధిగ మాట్లాడగలు తగవులు మాని ఐకమత్యముతో ఉండవలెననియు నిమ్నజాత్యుద్ధరణము అవశ్యకర్తవ్యమనియు చెప్పిరి.

అధ్యక్షులు వేముల కూర్మయ్యగారికి హరిజనులతరపున శ్రీ తట్టా రాఘవాచారిగారు సన్మానపత్రమును చదివిరి.

శ్రీ వేముల కూర్మయ్యగారు సమాధానం చెపుతూ గాంధీగారి వాయకత్వమే హరిజనులకు శరణ్యమనీ, స్వాతంత్ర్యం వస్తేకాని హరిజనుల కష్టాలు పోవనీ, సంయుక్త నియోజకవర్గాలే అవసరమనీ, హరిజనులకు అవిద్య పోవాలని, ఆంధ్రహరిజనులకు ఉద్యోగాలలో న్యాయం కలగాలని చెప్పారు.

40 మందికి సమ్మానం

తరువాత కూర్మయ్యగారిభార్య శ్రీమతి శ్యామలాదేవిగారికి హరిజనసేవకు రజతపాత్రను దుర్గాబాయిగారు సభతరపున బహూకరించారు.

సుమారు 40 మంది హరిజననాయకులను సేవకులను శాలువలతో సన్మానించారు. శ్రీ బి. ఎస్. మూర్తిగారు పరిచయవాక్యాలు చెప్పారు.

శ్రీ బి. ఎల్. శాస్త్రిగారు సభవారు వీరి శ్రేయస్సుకి పూనుకోవాలనీ కార్పొరేషనువారు కమిషనరు వెంకటనారాయణశాస్త్రి నాయుడుగారి రోజులందే ఈ హరిజనులకు హెచ్చుజీతాలు ఇవ్వమని కౌన్సిలువారు తీర్మానాలు గావించినా అస్కూలు పురుషులకు జీతం రూ. 17½-20-25 వరకు స్త్రీలకు రూ. 18½-16½-20 స్కేలు. ప్రకారం జీతాలు ఉంచకుండ పరిపాలన సాగించుకు పోవడం తరువాత వచ్చిన మేయర్లకు, కమిషనర్లకు, సభ్యులకు ఆగౌరవమనీ ఇకముందైనా వాటిని కార్పొరేషనువారు గుజస్తు జీతాలు ఇచ్చి ఆతీర్మానాన్ని ఆచరణలో పెట్టాలన్నారు. హరిజనులు పదిసంఘాలలో చేరక ఏకసంఘంగా చేశాలన్నారు.

శ్రీ తట్టా రాఘవాచారిగారు హరిజనులకు స్వంత కొంపలుగాని స్థలాలుగాని లేవని, వారిఇక్కట్లు పెక్కుగ నున్నాయనీ, శ్రీ సాంబమూర్తి, ప్రకాశంగారలు వీరి ఉద్ధరణకు పూనుకోక తప్పదన్నారు.

శ్రీ సాంబమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది.

సభకు ప్రకాశం, కాశీశ్వరరావు, బాపినీడు, ఘం. సీతారామశర్మ, న. హనుమంతురావు, కనుమధర్మన్న, జాషువా మొదలైనవారు విచ్చేశారు.

శరతుబోసును తిరుచునాపల్లి పంపుట

మదరాసు, డిసెంబరు 29:—

శరతుచంద్ర బోసుగారిని నిన్నరాత్రి తిరువాంకూరు ఎక్సుప్రెసులో తిరుచునాపల్లి జెయిలుకి తీసుకపోయిరి. వారిని సాగవంపుటకు పలంపురు స్టేషనువద్దకు వచ్చిరి.

ఆదివారం ఉదయం వారిని కలకత్తా మెయిలులో రిజర్వుడు 1 వ తరగతి బండిలో తెచ్చి చేపినబ్రిడ్జిలో దింపి, కారులో ఎగ్మూరుస్టేషను తీసుకపోయి, జెయిలుంగుర్రములో నుంచిరి.

మదరాసునకు భయంలేదు

ప్రజలు వెళ్లిపోనవసరంలేదు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, డిశంబరు 27:—

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు —

దూరప్రాచ్యపరిస్థితుల ననుసరించి మదరాసు నివాసులు కొన్నితెగలవారు భయపడుచున్నారనియు, అందులో ధనికులు కొందరప్పుడే తమ కుటుంబాలను కంజీవరం వంటి స్థలములకు పంపివేసిరనియు ప్రభుత్వవారికి తెలిసెను. తమంత తాముగాని, బలవంతంగా గాని ప్రజలు వెడలిపోవలసిన అవసరం వుండునంత ప్రమాదం మదరాసునకు ప్రస్తుతం ఏమిలేదని ప్రభుత్వంవారు అందరికి తెలుపగోరుచున్నారు. అవసరమయితే ప్రజలను పంపివేయుటకు తగినస్కీములను క్రద్ధగ ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారు. అట్టి అవసరమేవస్తే ముందస్సూచి యుండగనే ప్రజలకు ముందుగనే తెలియజేయుదురు.

ప్రస్తుతానికి యీ రాష్ట్రంలో, యితర చోట్ల బంధువులుగాని మిత్రులుగాని వున్నటువంటి మదరాసు నివాసులు భద్రతకొరకు తాము వెడలుటకుగాని, తమ కుటుంబాలను వారివద్దకు పంపుటకు వీలుంటే, అట్టి అవసరం వచ్చినపుడు ఆలస్యంలేకుండా వెడలుటకు వీలయేటట్లు తగు సన్నాహములు ముందు చేసుకోడంలో యెట్టినష్టంలేదు.

ఈలోగా అందరు శాంతంగానుండి భయం కలిగించే నిరాధారమగు వదంతులు నమ్మకుండాలి. ధరలు పెంచుటకై కొందరు వర్తకులు సరకు నిలవచేసి దాచియుంచుట ప్రభుత్వంవారు సహింపరు. ప్రజల నిత్యజీవనము సామాన్యంగా గడచిపోయేటట్లు అందరు తోడ్పడాలి.

క్రికెటుప్రదర్శన పోటీ

గవర్నరుజట్టు మదరాసు జట్టును 9 వికెట్లతో ఓడించెను

మదరాసు, డిశంబర్ 29:—

యుద్ధనిధి సహాయార్థం లీపాకు ఎస్. సి. సి. ఆవరణలో గత శుక్రవారం గవర్నరు జట్టుకును నిఖిల మదరాసు జట్టుకును ప్రారంభమైన క్రికెటు ప్రదర్శనపోటీలో గవర్నరు జట్టు 9 వికెట్లతో విజయంగాంచెను. మదరాసు జట్టు 1 వ ఇన్నింగులో 161 పరుగులు చేసెను (రామ్సింగు 66). గవర్నరు జట్టు 1 వ ఇన్నింగులో 329 పరుగులు చేసెను. మదరాసు జట్టు 2 వ ఇన్నింగులో 221 పరుగులుచేసెను (రామ్సింగు 51 సైలరు 47) గవర్నరుజట్టు మళ్ళీ రెండో ఇన్నింగులో ఒకరిని నోట్పోయి 57 పరుగులుచేసి 9 వికెట్లతో పోటీని గెలిచెను.

క్రిసుమస్ పండుగరోజు రెండు కూనీలు

ముగ్గురు అరెస్టు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, డిశెంబరు 27:—

25 వ తేదీ సాయంకాలము, క్రైస్తవుల పండుగరోజు, గుంటూరు యిజరైలు పేటయందు మాదిక క్రైస్తవులలో ఒక పార్టీకి చెందినవారు పండుగ చేసుకొని అందులో బి. జకరయ్య. చి. మార్కు, బి. పాతిపాటిగాడు, తప్పత్రాగి, దుర్భాషలు లాడుచుండగా, ఐజాకు, అతని కుమారుడు యేసుదత్తము అడ్డుపోగా, వాగ్వాదము జరిగి, బి. జకరయ్య, మరిద్దరు కలసి ఐజాకును, అతని కుమారుని బల్లెముతో పొడిచి చంపిరని తెలియుచున్నది.

గుంటూరు పోలీసువారు నిన్న బి. జకరయ్య, మార్కు, పాతిపాటిగాడు, అను వారిని అరెస్టుచేసి సబ్ జైలునందు నుంచిరి.

ఆదవాని

హగరీ వాటర్ స్కీము

డిసెంబరు 28:—

గవర్నరు అడ్వైజరు రూపరు ఫర్డుగారు నిన్న ఉదయం యిక్కడికివచ్చి హగరీవాటరు స్కీము ప్రారంభోత్సవము జరిపిరి. మ్యునిసిపాలిటీవారు స్వాగతమొసంగిరి. ఇక్కడ నుండి రూపరుపర్డుగారు బళ్లారి వెళ్లిరి.

ఆదవాని తాలూకా, కలుదేవకుంట గ్రామంలో ఆరోగ్య శిక్షణవారము జిల్లాబోర్డు మెంబరు కె. సి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను జరిగెను.

రూజువెల్టు అధ్యక్షుడు

సైనిక నౌకాశాఖల ఉద్యోగులతో సంప్రదింపుట

వాషింగ్టన్, డిశంబర్ 28:—

రూజువెల్టు అధ్యక్షుడు అమెరికా సైనిక నౌకాశాఖల ఉన్నతోద్యోగులతో యీ నాళ మమారు అరగంటసేపు సంప్రదించిరి. కలనలు నాక్సు, స్టిమ్సన్, జనరలు ఆర్నాల్డు, అడ్మిరలకింగ్ యిత్యాది ఉద్యోగులతో సమాలోచనలు జరిగెను. సభానంతరం కలనలు నాక్సుగారు పత్రికాప్రతినిధులతో సభ విషయాలు అత్యంతరహస్యమనిన్నీ బ్రిటిషు ప్రతినిధి ఎవరూ హాజరుకాలేదనిన్నీ తెలిపిరి. ఆంగ్లో-అమెరికా యుద్ధసంఘ సభికూడా బహుశా ఉదయమునజరిగెను. అయితే దానిసమాచార మేమీ తెలుపబడలేదు.

మదరాసు రేడియో

(30-12-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమాన విషయాలప్రసంగం లేదా గ్రామఫోను రికార్డులు. 8-0 గం. శ్రీ యం. రంగాచారి రికార్డులు 8-15 గం. ఆంగ్లమునవార్తలు. 8-25 గం. శ్రీమతి సుందరితంపి (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ సి. యస్. శ్రీనివాసరావు (మురళి) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ మృత్యుంజయశర్మ (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ పురందరదాస కర్నాటకమాత్రమంతేలిచే కన్నడమున నాటకం. 2-50 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీమతులు రాజలక్ష్మి లలితా రాఘవన్ 5-45 గం. శ్రీమతి కే. బి. సుందరాంబాళ్ రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీ సి. యస్. శ్రీనివాసరావు (మురళి) 6-35 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (గోటువాద్యం) 6-45 గం. తమిళ వీధి నాటకం. 7-0 గం. తెలుగుమహాకావ్యాలు నా అభిమాన రచయితలు (శ్రీ వాణిల్ల వెంకటేశ్వరశాస్త్రులచే ప్రసంగం.) 7-10 గం. సుందరితంపి (గాత్రం) 7-25 గం. వాణిజ్య వార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ చెంబై వైద్యనాథభాగవతరు (గాత్రం) 9-0 గం. ప్రజారోగ్యం దాని రక్షణగూర్చి ప్రసంగం. 9-10 గం. రికార్డు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. బి. బి. సి. 9-45 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

(60-98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-35 గం. మళయాళంలో వార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు, 211 మీటర్లలో వలె. 7-45 గం. శ్రీమతి సుందరితంపి (గాత్రం) 8-0 గం. నుండి 9-30 గం. వరకు శ్రీమతులు రాజలక్ష్మి, లలితారాఘవన్ (గాత్రం) 10-0 గం. హిందూస్థానీరికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యస్. ఆర్. కృష్ణ అయ్యరు (మురళి) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. ఆర్. కృష్ణఅయ్యరు (మురళి) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. శ్రీమతి యస్. కమలాంబాళ్ (గాత్రం) 2-30 ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి యస్. కమలాంబాళ్ (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. రేడియో వాద్యగోష్ఠి. 7-0 గం. చెంబై వైద్యనాథ భాగవతరు రికార్డులు. 7-15 గం. మన యుద్ధసహాయ్యయత్నం. 7-30 గం. ప్రకటనలు, శాంతఆప్టె రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. మదరాసులోవలె. 9-0 గం. చిన్న కథ. 9-15 గం. జేనిబారాణి రికార్డులు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 10-0 గం. ముగింపు.

దేశమంతయు నాదరించుచున్న

చేనేత వస్త్రములు

మా వందలపాక చేనేతవస్త్రములే

సంక్రాంతి, బక్రీద్, క్రిస్టమస్ పర్వదినములకు సిద్ధముగా నున్నవి. ప్రత్యేక జాణ్యములు, గ్రాత్తరకములు, పక్కా రంగులుగల వస్త్రింగుతానులు, పంచెలచాపులు వగయిరా మా పందలపాక జరిగి ఎజ్జప్రత్తినూలుతో ప్రత్యేక ధారణమునకు బహుమతులకు చేయబడ్డవి.

ఈ "భారతమాత" రిజిస్టర్డు ట్రేడుమార్కును మాచి కొనుడు. గళ్ల వస్త్రింగుతాను ప్రతి 2-వ గజమునకు యీ కంపెనీవారి అక్షరములు గుర్తించికొనుడు.

వివరములకు:—

ది ఇండియన్ హాండ్లూం టెక్సుటైల్సు కంపెనీ (రిజిస్టర్డు)

పందలపాక, తూర్పు గోదావరిజిల్లా.

మీ గొంతు

ఊపిరితిత్తులను కాపాడుడు

దగ్గు, పడిసెము, జలుబు, గొంతునొప్పి లేక శ్వాసనాళి ప్రదాహమువలన మీరు బాధపడుచుండిన విషనివారక ఆఘ్రాణగుళికలు పెప్సు మీబాధను అతిశీఘ్రముగా నివారణచేయును.

పెప్సు నోటియందుంచుకొనిన, దీనిలోని మందుప్రభావము గాలిని పీల్చినప్పుడెల్లా ఊపిరితిత్తులలోనికి వ్యాపించును. ఈరీతిగా పెప్సు అంటువ్యాధులకు మూలకారణమగు క్రిములను నిర్మూలించును. గొంతుకుఅడ్డుపడుచుండిన కఫమును తొలగించి, గొంతునొప్పిని తగ్గించును. పెప్సు ఎదురుమ్ముకు, ఊపిరితిత్తులకు రక్షణ చేకూర్చును. మందుల వర్తకు లందరు పెప్సు సీసా ఒక రూపాయ కంతున అమ్ముచున్నారు.

ఏజంట్లు:-మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు నే వింపుడు.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు.

వైవాహిక సౌఖ్యం సంపూర్ణంగా అనుభవించుటకు

"డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్సు" వాడండి

"డా॥ మహాంబ్స్ నైట్ పిల్సు" స్త్రీ పురుషులకు సంభవించు నరముల బలహీనత, నిద్రలేమి, జ్ఞాపకశక్తి క్షీణించుట, లేక బలహీనత, ధాతుపుష్టి తగ్గుట మున్నగువ్యాధులకు అమోఘమైన రసాయనము. నపుంసకత్వము, ఇంద్రియనష్టములను తప్పక కుదుర్చును. ఉల్లాసము, ఉద్రేకము, ఇంద్రియపుష్టిని తక్షణమే కలుగజేసి వైవాహిక సౌఖ్యాన్ని సంపూర్ణముగా అనుభవించుటకు ఉపకరించును. అది నిరపాయకరమైనదనియు, మత్తుపదార్థములు కలియలేదనియు, పూచీ ఇవ్వబడును. ఒక పెట్టె పది మోతాదులు కలదై సంపూర్ణముగా పునఃయౌవనమును ప్రసాదించుటకు చాలినదై యుండును. సమయానుకూలముగా వాడినచో ఒక్క మోతాదే ఆశ్చర్యకరమగు కలుగజేయును. కాబట్టి పెండ్లి అయిన ప్రతిపురుషుడు ఒక పెట్టెను తప్పక దగ్గర ఉంచుకోవాలి. వాడిన కొన్ని నిముషములలోనే దాని గుణమును తెలియజేసి బలమును, స్తంభనశక్తిని అనేకరెట్లు ఎక్కువజేస్తుంది. వయో విచక్షణలేకుండా ప్రతివారు కోరినప్పుడల్లా సంపూర్ణ సంసారికసౌఖ్యాన్ని పొందుతారు. "డా॥ మహాంబ్స్ నైట్ పిల్సు" ప్రపంచంలో నికరమైన యౌవనశక్తిని కలిగించు అద్భుతమైన వనమూలికారసాయనము. కొద్దికాలంలో నమ్మకముగా గుణమిచ్చేమందు ఇది ఒక్కటే. ఒక పెట్టె వెల రు 5 లు. తపాలఖర్చు 9 అణాలు. వీరు భద్రముగా ఉండేటం గమనించండి. అన్నిమందుల షాపులలో దొరుకును. ఏజంట్లు:

అప్పా అండ్ కంపెనీ, అప్పా బిల్డింగ్స్, చైనాబజారు, మద్రాసు.

ఒకనెలకుమాత్రమే తగ్గింపు ఖరీదు.

100 కార్డులుగల సెట్టు 1-8 ఖరీదు రు 5-12-0

కార్డు పటములు

భార్యాభర్తలయొక్క శృంగారవినోదములకు సంబంధించిన రహస్య స్థితులను చూపునట్టి అందమైన వివిధ రీతుల గల అపూర్వమైన సెట్టు. తపాలఖర్చుతో సహా 100 కార్డులు గల సెట్టు 18 రు 5-12-0 వీటిలో ఏర్పరచిన 25 కార్డులుగల సెట్టు 1-8 తపాలఖర్చుతో సహా రు 2-10-0; 25 కార్డులకు తక్కువ కనపంపబడదు.

AMERICAN CORPORATION.,
K. C. (A. R. M.) AMRITSAR. 6 (2-145)

శ్రేయస్సు ఆమ్లా పోమెడ్
వనమూలికలతో తయారయినది
ఒకసారి పరీక్షించుడు

ఆంధ్రపత్రిక

బహుమతి 1942 కాలెండరు బహుమతి
ముంబాయి కౌండల్ సెట్టు సోపు పాకెట్టు కొనువారికి (1 బంగారు 1 బంగారు 1 రోజేమునెబ్బలు)
అందమైన మహావిష్ణు కాలెండరు ఉచితం
అంగడి అమ్మబడును & at Sait Nagjee Purushotham & Co. Madras

మితవాద సభ

బ్రిటిషు వారి పద్ధతి మారవలెను

ఇండియాను యుద్ధప్రవాహం నుండి తప్పించవలెను

మితవాదులసభా తీర్మానాలు

మదరాసు, డిసెంబరు 29:—

భారతమితవాదులు సభ నిన్న సైలాపూరు సంస్కృతకళాశాలలో సర్ విజయ రాఘవాచార్యులగారి అధ్యక్షతన మూడవ అఖిలనాటి సమావేశము జరిగెను. ముందుగ సర్ చిమనాలాల్ సెటల్వాడుగారు యుద్ధప్రమాదమును గూర్చిన తీర్మానం ప్రతిపాదించిరి.

మార్పాచ్యాయుద్ధము ఇండియాను యుద్ధరంగానికి చేరువచే నది కావున యీప్రమాదం నుండి కోట్లకొలది భారతీయప్రజలను రక్షించుటకు దేశములోని మనుష్యశక్తికి ఏమి సంభవము కాకుండ జాగ్రత్త తీసికొనియుండవలెనయు, ప్రభుత్వోద్యోగులను ప్రజలను యిందు కలసిపనిచేయాలనియు, ఇండియా విషయమున బ్రిటిషు ప్రభుత్వంవారైతిరి మునకు క్రొత్త మనస్తత్వం ఇండియాలో సృష్టిస్తేగాని, యీకార్యం సాధ్య కావనియు తీర్మానము నందు తెలుపబడెను. సర్ సెటల్వాడుగారు తీర్మానము బలపరచుచు పకిస్తాను స్వాతంత్ర్యం, అహింసా అనువిషయాలను పెట్టకుండుటకిది సమయంకాదనియు, ఇండియాలో ఏవిధగరువైనా ఎవ్వరైనప్పటికి బాంబులు పడవచ్చునని యు, ఇంగ్లీషువారు ఓటితో మనగతి ఏమవునో ఎవ్వరు చెప్పలేరనియు నడిగిరి. అయితే బ్రిటిషువారు ఇండియావిషయమున చాల అనుచితంగా ప్రవర్తించరనియు, దేశరక్షణకు తగుశ్రద్ధ వహించలేదనియు, పరిశ్రమలభివృద్ధికి దేశ సామగ్రియంతకు కావలసిన ఆయుధసామగ్రి యిక్కడ తయారుచేయవలసిందనియు చెప్పిరి.

పండిత పంజ్రు, శ్రీ. బాలసుబ్రహ్మణ్యయ్యరుగార్లు మరియువుపన్యాసకులు తీర్మానమును బలపరచిన తరువాత పి. ఎస్. శివస్వామి అయ్యరుగారు తమ దేశస్వాతంత్ర్యం లభించుచుండగనే ఆశ్రయించి తాము యుద్ధంలో పాల్గొనగోరాడగలను కాని, యిప్పుడున్నట్లే యిక ముందుకూడా వుండెదానికంటే ఎవ్వరును యుద్ధంలో దిగరని తెలిపిరి. ఇండియాకు న్యాయం జరిగినగాని ఇండియా పూర్తిగ యుద్ధంలో సహాయం చేయజాలదని తెలిపిరి.

తీర్మాన మంగీకరించబడెను.

రాజ్యాంగవిధానము

సర్ పి. శివస్వామియ్యరుగారు యీదిగువ తీర్మానం గావించిరి:—

1. "అట్లాంటిక్ ప్రణాళికనుండి ఇండియాను మినహాయించుచు ప్రధానమంత్రి ఉపన్యసించినందుకును, ఇండియాపట్ల తమ విధానమేమి మారదని అనో, లేనిపోనో ప్రభువులు ఉపన్యసించినందుకును యీ సభవారు నిరసనము తెల్పుచున్నారు

2. వైస్రాయి కార్యవర్గమునందు మరొందరుగా భారతీయులను నియమించుటకు మంచిదే గాని, అది చాలదు. కేంద్రం ప్రభుత్వమునందును దేశ భారతీయులే యుండి, దేశరక్షణ ఆర్థికశాఖల పరిపాలనకూడ వారి వశముండే యుండవలెను. వారు సమష్టిబాధ్యతతో పరిపాలించాలి. అట్టి భారతీయ కార్యవర్గము, కేంద్రశాసనసభలు అంగీకరించిన వ్యవహారములందు బ్రిటిషుప్రభుత్వము సాధారణముగ జోక్యం కలిగించుకోరాదు.

(3) అంతర్జాతీయ సామ్రాజ్య వ్యవహారములందు ఇండియాను యితర అధినివేశ ప్రభుత్వములతో సరిసమానంగా, ఈ క్రొత్త దేశీయ కార్యవర్గమును చూడవలెను. బ్రిటిషుప్రభుత్వ వారి ఉద్దేశం సరియైనదని బుజువుచేసి, సందేహాలు లేకుండ మనగలిగియు ఇండియాను ఇంగ్లాండు, యితర అధినివేశ రాజ్యములతో సరిసమానముగ చూడాయిత్తు మని యీపుడు ప్రకటించవలెను.

(4) అంతర్జాతీయ పరిస్థితుల ననుసరించి పై మరతులను వెంటనే అంగీకరించుట చాల అవసరము కావున ప్రభుత్వంవారు వెంటనే చర్యదీసుకోవాలనియు, ఇండియా ప్రభుత్వమునకు ప్రజలకు సహకారం పరిపూర్ణ ఇండియా ఇగ్రాడులు రెండింటి శ్రేయస్సుకు వసరమనియు యీ సభవారు దలంచుచున్నారు.

మన దేశంకొరకు యుద్ధంచేయు సైన్యములో చేరుడని యువకులకు తమ కోరవలసిన "ఎవరి దేశం" అని వారు యిదివరకు ప్రశ్నించినారనియు, యీ యుద్ధంలో చేరి పోరాడితే తమ దేశంకొరకే పోరాడుచున్నామను భావం భారతీయుల కుండాలనియు, ముందు బ్రిటిషు ప్రభుత్వం స్థానిసాధనసమ్మతం ఉండడానికి యిప్పుడు కార్యవర్గంలో పూర్తిగ భారతీయులనే నియమించవలెననియు, చెప్పిరి.

శ్రీ వి. ఎస్. చంద్రశేఖరరావుగారు తీర్మానాన్ని బలపరుచు అల్పసంఖ్యాకవర్గములు బుజ్జగింపులకు లొంగిపోరాదనియు, కాంగ్రెస్ పెండింగ్‌లోనుండ క్రొత్త రాజ్యాంగధారణం యేర్పాటుచేయకుండా వుండవచ్చునని గాని, యిప్పుడుదగు స్థిరసంకల్పంతో వుండాలనియు బ్రిటిషు పార్లమెంటరీ పద్ధతియే అనుసరింపదగదనియు చెప్పిరి

పి. ఎస్. సుబ్బారావుగారు కరిపాలవాధికారం వెంటనే భారతీయులకు మార్పు చేయాలనియు యుద్ధాన తిరం కాతిన్నగ జరుగుచు భారతీయ దేశీయప్రభుత్వ ప్రతినిధులే పోటెలెగాని ఇండియాను త్రి నియమించువారు కుండరాదనిరి.

కార్యనిర్వాహక సంఘమునందు హిందువులు ముస్లిములు జనసంఖ్యనుబట్టి ప్రాతినిధ్యముండాలని తీర్మానాన్ని మార్చాలని ఎస్. శ్రీనివాసయ్యరుగారు (హిందూ మహాసభ) కోరిరి. కాని తీర్మానం ఎట్టి మార్పులేకుండ ఏకగ్రీవంగా అంగీకరించబడెను.

ఇతర తీర్మానాలు

పండిత హృదయనాథ కుంజ్రూగారు ప్రతిపాదించిన యీ దిగువతీర్మాన మంగీకరించబడెను.

"ఇండియాకు తనరక్షణ యుండుటకై డిఫెన్సుశాఖ పరిపాలన ప్రజాస్వామ్యమును బడసిన భారతీయులకి ఒప్పంగవలెను; దేశరక్షణసైన్యములను పూర్తిగ దేశీయంగా మార్చవలెను; సైన్యం, నౌకాదళ, విమాన దళములందు అన్ని తరగతులలోను భారతీయులను నియమించవలెను. వీరజాతులు భీరుజాతులను వ్యత్యాసం లేకుండ అన్ని రాష్ట్రాలలోని వారిని సైన్యంలో యిడివారికన్న ఎక్కువగ చేర్చుకొనవలెను. యుద్ధసరకులతయారుచేయు విషయమున సైన్యాన్ని చర్య సంతృప్తికరంగానే యుండు. కాని యితర విషయములందు చర్య సంతృప్తికరంగాలేదని యీసభవారు తలంచుచున్నారు."

భారతీయ నౌకాదళమునందు బ్రిటిషువారు భారతీయులు 21 రకములవారు సేనాపతులనే తెలిపెదనియు, యిప్పుడు యుద్ధప్రమాదం తూర్పుండి కష్టనష్టంగా మదం నీలను చెలగాలిలను గూడ సైన్యానికి తగినట్లు తయారుచేయాలని కుంజ్రూగారు తెలిపిరి

భారతసంస్థానములందు ప్రజలకు ఆస్తి రక్షణ, వాక్స్వాతంత్ర్యము ప్రార్థనాదిసౌకర్యములు పరిపాలనాపద్ధతిందు ప్రాతినిధ్యము యిమ్మని కోరుచు అధ్యక్షులు తీర్మానం ప్రతిపాదించగ అంగీకరించబడెను.

ఇండో-బర్మా ఒడంబడిక సింహళం బారతప్రభుత్వముల సమష్టినివేదిక ఖండించుచు తీర్మానించబడెను.

సస్సుయిదాలో భారతీయుల నియమించాలనియు, రసాయన పరిశ్రమలు, నౌకానిర్మాణ, విమానాలు మోటారు, ఇంజనులు నున్నవని తయారుచేయు పరిశ్రమలు ఎక్కువచేయాలని కోరుచు మరి కొన్ని తీర్మానములు గావించబడెను.

ఇండియా డిఫెన్సుయాక్టు ప్రకారము విచారణ లేకుండా నిర్బంధించబడిన వారి విషయం ప్రతిరాష్ట్రంలో కొందరు హైకోర్టు జడ్జీలు తగును విచారించుచుండునట్లు ఏర్పాటు చేయవలెనని తీర్మానించబడెను.

నిరుద్యోగ ఏర్పాటు చేయాలని ప్రజలను ప్రభుత్వంకోరబడెను.

వచ్చేవ సంవత్సరసభ నాగపూరులో జరుపుటకు నిశ్చయింపబడెను. సర్ విజయరాఘవాచారుగారు అధ్యక్షులుగను, ఎం. డి. అల్లికరు, ఎన్. సి. బుంచు, ఎన్. సి. కేలకర్లు కార్యదర్శులుగను, పెంకుండు పెద్దలు ఉపాధ్యక్షులుగను నియమించబడిరి.

అధ్యక్షుని ముగింపు ఉపన్యాసానంతరం టి. ఆర్. జె. కట్రామశాస్త్రిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

హాంగ్‌కాంగ్ ద్వీపం

జపానీయులు పూర్తిగా ఆక్రమించినట్లు ప్రకటన

టోకియో, డిసెంబరు 28:—

ఇంపీరియల్ యుద్ధకార్యాలయంనుండి ఆదివారం మధ్యాహ్నమున వెలువడిన సైనిక నౌకాశాఖ సంయుక్త ప్రకటనలో జపాను సైన్యము నౌకాదళములు శుక్రవారంరాత్రి 6 గంటలకు హాంగ్‌కాంగ్ ద్వీపమును పూర్తిగా ఆక్రమించినట్లు తెలుపబడెను.

చైనీయుల యుద్ధకార్యాలయ ప్రకటన

శంకింగ్, డిశంబరు 28:—

ఆదివారం చైనీయుల యుద్ధకార్యాలయ ప్రకటన యిట్లు చెప్పుచున్నది.

చైనాసేనలు అందు క్రొత్తసేనలు కూడా కలిసి ఉత్తర హునాన్ రాష్ట్రమునకు వచ్చి పాటగ్ నది దక్షిణతీరమున జపానీయులు చొచ్చుకొనియున్న స్థానములనుండి వారిని వెనకకు నెట్టగల్గెను.

హాంగ్‌కాంగ్ పతనముగూర్చి ఒక చైనాపత్రి విమర్శ

చంకింగ్, డిశంబర్ 28:—

హాంగ్‌కాంగ్ పతనంగూర్చి టాకుగ్ పో అనే చైనీస్ పత్రిక సంపాదకీయములో యిట్లు వ్రాసెను:—

హాంగ్‌కాంగ్ పతనంగూర్చి చైనీయులు అత్యంతముగా విచారపడుచున్నారు. నూరేండ్లనుండి హాంగ్‌కాంగ్ బ్రిటిషువారి దెనప్పటికి అక్కడి నివాసులు అధికసంఖ్యాకులు చైనీయులే. బ్రిటిషువారు అదరుముతో చైనీయులను చూస్తుండిరి. హాంగ్‌కాంగ్‌లో నడిచిన చైనీయులెన్నటికి తమను విదేశము వచ్చినట్లు యెంచలేదు. జపాను యుద్ధప్రారంభించుటతోడనే చైనీయులు తమశక్తి కొలది సహాయ్యము మొదలిరి. చైనా బ్రిటిదేశాలు చేయుయుండేవరకు ఎన్నటికైనా హాంగ్‌కాంగ్ మళ్లీ తమవశము కాగలదని విశ్వాసమున్నది.

భగల్పూరు ఉత్తరువులు నిరశించుట

27-వ తేదీన సభ ప్రారంభమయినపుడు, యీదినసతీర్మానములు ఆమోదించబడె:—

మితవాదమహాసభ గౌరవము కాపాడుటకు ఎన్నియో కష్టములకోర్చి పాటుపడిన నిర్వాహకులు యజ్ఞేశ్వరదిం తామణిగారికి యీ సభవారు విచారము తెల్పుచు, వారుచేసిన ప్రజాసేవను కొనియాడుచున్నారు. డా॥ సతీంద్రనాథటాగూరు, బర్జ్వానుమహారాజు, ఎస్. పి. బాసు, ఎస్. బి. గోఖలేగార్లు మరణమునకు గూడ యీ సభవారు మిక్కిలి విచారము తెలిపిరి.

భగల్పూరులో హిందూముస్లిములకు జరుగుచున్న ఘర్షణలు ప్రభుత్వ వారు జరిగించేసి ఉత్తరువు చాల శోచనీయమైనది; దానికి కట్టి పబ్బు అగుపడదు. ప్రజాప్రాథమిక హక్కులకు విరుద్ధముగ నున్నది. న్యాయబద్ధముగు ప్రజల హక్కులను, ప్రభుత్వమువారు ఏమయిన ప్రమాదం వచ్చునని అనుమానం ఉన్నచో రక్షించవలసి యున్నను అట్లు చేయక, హిందూమహాసభ అధ్యక్షుని నిరర్థ నాయకులను చిక్కులలో పెట్టిన ప్రభుత్వ చర్యను యీ సభవారు ఖండించుచున్నారు."

తరువాత పకిస్తాను నిరసనతీర్మానమును యీ దిగువరీతిని ఇ. వినాయక రావుగారు ప్రతిపాదించిరి.

భారతదేశమును మతములప్రకారము పకిస్తాను, హిందూస్తాను అని విభజించుటకు యీ సభవారు ప్రతికూలంగాయున్నారు. అట్టి విభజన జాతీయతా ప్రతికూలం, ఐకమత్యనిరోధకము, జాతివిచ్ఛిన్నతకు కారణమగునని యీ సభవారు తలంచుచున్నారు.

డా॥ ఎస్. ఎస్. మహాజానిగారు బలపరచినతరువాత తీర్మానం అంగీకరించబడెను.

ప్రత్యేక నియోజకవర్గములు

ప్రజలలో అన్ని తెగలవారికి రక్షణయుండుట అవసరమని అంగీకరించుచు, భారతదేశ రాజకీయపరిణామము ప్రజాప్రభుత్వ విధానస్థాపనమే కనుక, ఆది జాతిమత విభేదముల నాధారముచేసుకొని యుండరాదని యీసభవారు తలంచుచున్నారు. కావున ప్రత్యేక నియోజకవర్గములున్ను, ప్రస్తుతపు కమ్యూనలు అవార్డున్ను స్థిరముగా నుండరాదనియు యీసభవారు ఖచితముగ అభిప్రాయం తెల్పుచు; ప్రస్తుత పరిస్థితులలో యీ సంస్కారము చేయ వీలు లేదు కావున, కొంతకాలంవరకు వేరు వేరు సంఘములకు కొన్ని స్థానములను ప్రత్యేకించి సమష్టి నియోజకవర్గములను స్థాపించి, ప్రత్యేక నియోజకవర్గములను తీసివేయవలెనని యీ సభవారు కోరుచున్నారు.

పై తీర్మానమును డా॥ యం. డి. అల్లికరుగారు ప్రతిపాదించిరి. దిలీపుమానసింగారు బలపరచిన పిదప ఆమోదించబడెను.

ఋగ్వేదంనాటినుండి ఇండియా ఏకదేశమే

ఏకభాష లేకుండుటే బానిసత్వానికి కారణము

వినోబాభావేగారి పట్టప్రదానోపన్యాసము

మదరాసు, డిశంబరు 29:—

శ్రీ వినోబాభావేగారు, మహాత్ముడు నిర్ణయించిన ప్రథమ సత్యాగ్రహి. నిన్న సాయంకాలం దక్షిణభారత హిందీప్రచార సభవారి పట్టప్రదానోపన్యాసము నొసంగుచు, మన దేశములో అంతర్రాష్ట్రీయ సమష్టిభావ లేనందున నేడు పేరు భాగములుగ చీలిపోయితిమనియు, విదేశీయులీ దనుకొని మనపై అధికారం చెలాయిస్తున్నారనియు, హిందూస్తానీ భాషను జనబాహుళ్యానికి తెలిసిన భాష కనుక దానిని నేర్చినచో తిరిగి మన స్వాతంత్ర్యమును సంపాదించుకోగల మనియు చెప్పిరి.

భావేగారు 80 నిముసములు ఆశుధారగ ఉపన్యసించిరి. ఇది వరకు పట్టప్రదానోపన్యాసములవలె వారు సదువజాలనందుకు మన్నింపగోరిరి. తాను కెయిరు యాత్రికుడనియు, క్రిస్టమసు పండుగరోజులలో సత్యాగ్రహం విరమింపబడినందున మదరాసునకు ప్రథమసారి రాగల్గితినియు, లేకున్న నాగపూరు కెయిలులో కాంగ్రెసువాడినని తెలిపిరి.

"దక్షిణదేశంవారు చాలాభిమానగౌరవంగలవారు. ప్రపంచంలో యితర ప్రాంతాలందు భక్తిగౌరవ అంతరించినా ద్రవిడదేశంలో మిగిలియుండునని భగవద్గీతలో చెప్పబడియున్నందున, దక్షిణదేశంలో అభిమానం.

ప్రపంచమంతటిలో అతి ప్రాచీనమగు సాహిత్య ఋగ్వేదం అందులో గాలి రెండు వైపులనుండి విస్తుందనియు, ఒకవైపు పుళ్లండల మీదనుండి ఇంకోవైపు సముద్రమువైపునుండి వస్తుందనియు ఋగ్వేదంలోగలదు. అందువలన ఆదివాసి ప్రకారం హిమవత్పర్వతమునుండి హిందూమహాసముద్రంవరకున్న దేశ ఏకదేశంగా వారు భావించినట్లెంచవచ్చును. తరువాత వాల్మీకి రామాయణం కూడ రాముని ధైర్యం హిమవత్పర్వతమువలె ఉన్నతమైనదనియు, భావం సముద్రమువలె లోతైనదనియు చెప్పబడినందున, మన దేశం సరిహద్దు లీరీతి నని ఎంచినట్లు భావించవచ్చు.

రాధారిమార్గాన్, సంబంధాలు లేని ప్రాచీనకాలమునాటి యీ మన భారతదేశం ఏకదేశంగా పరిగణింపబడియుండి, యిప్పుడు హిందూస్తాను ఏకదేశ కాదని ఎవరనగలరు? ఇప్పుడు యూరోపులో జరుగుచున్న మహాయుద్ధాలన్ని పూర్వమే భారతదేశంలో జరిగిపోయి, భారతదేశకృత స్థాపించబడెను యూరోపులో యింకా ఐ మత్యం కుదరలేదు. ఈవిషయమున ఇండియా యూరోపునకు మార్గదర్శనంది.

భారతదేశానికి రాజ్యాంగాన్ని శంకరాచార్యులు కేరళదేశంలో పుట్టి, తద్వైత సిద్ధాంతబోధ యావద్భారతదేశంలో జరుపుటకు అప్పటి యూరదేశభాషయగు సంస్కృతమును వాడెను. అప్పటిలో హిందూదేశమంతకు సంస్కృతం ఏక భాషగ ఉపయోగపడెను కాని సంస్కృతం కాలక్రమేణ సామాన్య ప్రజలకు అర్థంకాకుండా పోవడంచేత తరువాత వచ్చిన మహనీయులు వేదపురాణాలలోని విషయాలు ప్రజలకర్థమగుటకు వివిధరాష్ట్రీయులందలి భాషలనే వాడిరి. తుకారాం మరాఠీలోను, తులసిదాసు హిందీలోను, చైతన్యుడు బెంగాలీలోను వ్రాసిరి.

బ్రిటిషువారు రావడంతో సంస్కృతం తెచ్చిపెట్టిన మంచి అంతా మరుగుపడింది. దేశమంతకు ఒకభాష లేకపోవుటచేత, వేరు వేరు రాష్ట్రాలవారిగా విభజింపబడియుంటిమి. దాడివచ్చిన విదేశీయుడు, యీ అవకాశం చిక్కబట్టి, మన విభజన సైనిక ప్రయోజనాలకుగూడ ఉపయోగించెను. దేశాన్ని ఉత్తరదేశం, దక్షిణదేశంగా విభజించి, 1875 సం॥ సైనిక తిరుగుబాటులో దక్షిణదేశ సిపాయిల సహాయంతో ఉత్తరదేశ సిపాయిలను ఓడించెను.

భిన్నత్వంలో ఏకత్వం సంపాదించుటకు హిందూస్తానీయే సాధనము. సంస్కృతం యిప్పుడందరికి అర్థంకాదు. ఇంగ్లీషు పరాయి పాలితులభాష కనుక సామాన్యప్రజలకు పనికిరాదు కావున హిందూస్థానీయే సరళభాషగా ఉండాలని మహాత్ముడుగూడ అంగీకరించెను. కాంగ్రెసు పుట్టినపుడు ఇంగ్లీషు యీ దేశంలో శాశ్వతమత్యం కుదిరించగలదని అనుకున్నారు కాని అది అపనిచేయలేదని, అందుకే అర్థమగు సామాన్యభాషయే అపని చేయగలదని త్వరలో గుర్తించబడెను.

విదేశభాషా గ్రంథాలద్వారా విజ్ఞానం ఎక్కువ కేర్పడలేదు. శాస్త్రీయ గ్రంథాలు మాతృభాషద్వారా 15 సం॥ బాలురు సమాచారాలు తెలుసుకోడానికి విద్యావిధానం కోర్పడాలి. ఇపుడు మన విద్యార్థులు ఎం. ఏ. లు విదేశభాషలో ఉపన్యాసాలిస్తుండడం తీర్చుకొని, స్వయంగా ఆలోచించుకొనే శక్తికోల్పోయినారు. చదువుకొనుగాయినను పన్న నిర్మలమయ మేధస్సు నాశనమగుచున్నది.

విదేశభాషలు ఆత్మప్రబోధకములు కావు యూరోపు విజ్ఞానవిధానికి మాతృత్వానికి ఎంతో భేదమగలదు. "ఒకస్టీమరులో 500 ఆత్మలు (సోల్సు) గలవు" అని ఇంగ్లీషుభాషలో వ్రాస్తారు. అందరిలోని ఆత్మఒకటే యని మనం నమ్ముతూవుంటే, మనిషిలోఆత్మ వుందని వారంటారు అందరిలోని ఆత్మఒకటే యని గుర్తించడమే విద్యయొక్క ప్రధానలక్షణం. అది గుర్తించి ఘడే దేవాలయంలో హరిజనులను ప్రవేశపచేయుగలం. హిందూ-ముస్లిము సఖ్యతకూడ అదే మూలం. భాషైక్యతకన్న భావైక్యతగూడ సఖ్యతకు ఎక్కువతోడ్పడును హిందీ-ఉర్దూ వివాదం అంత చిక్కయినది కాదు. మాత అనుమాటకు, మా అనుమాటకున్న వ్యత్యాసం ఎంతో యీరెండు భాషలకు అంతే. భాషలో కొన్ని సంస్కృతమాట లెక్కువున్న, పరభాషమాట లెక్కువున్నా ప్రమాదంలేదు. విద్యార్థు లివి వాడుటలో దిగరాదు. హిందూస్థానీ భాష రెండింటికి సమయిందని మహాత్ముడు దానిని సర్వగుణయుగల భోజనంవంటిదిగా నెంచి, దేశభాషగ నిర్ధారణ చేసెను.

విద్యావంతులలో నూటికి పదిమంది హిందీ నేర్చియున్నారని మీరు తెల్పుచున్నారు. మీ కృషి మెచ్చదగియున్నది," అని ఆచార్యభావేగారు తెలిపిరి.

రామశాస్త్రిగోయంకాగారు వందనము లర్పించుచు, ఆఖరు స్వాతంత్ర్యసమరమందు ప్రథమయోధుడు భావేగారివర్ధంతి లభించినందుకు మనమంతా ధన్యులమనిరి.

ఆర్. డి. మిశ్రగారు, పరీక్షలకార్యదర్శి వార్షికనివేదిక చదివిరి. 1922 సం॥నుండి హిందీపరీక్షను యీరాష్ట్రమునందు జరుపుచుటమనియు, యీ యేడు 14590 మంది ప్రాథమిక, 4'14 మధ్యమ 2307 రాష్ట్రభాష పరీక్షలకు హాజరయిరని తెలిపిరి ఇతరవరకు రాష్ట్రభాషలో డిగ్రీపొందినవారు 1866 కలరనియు, అందులో యీయేడు 178 మంది గలరనియు చెప్పిరి.

ఫిలిప్పైను దీవుల రక్షణ

—(:)—

ప్రెసిడెంటు రూజవెల్టు వాగ్దానము

ఫిలిప్పైను ప్రజలకు స్వాతంత్ర్యము చేకూర్చు శపథము

వాషింగ్టను, డిశంబర్ 29:—

ఫిలిప్పైను దీవులకు స్వాతంత్ర్యము చేకూర్చెదము, ఫిలిప్పైనులను శత్రువు బారినుండి తప్పించి రక్షించెదము అని వాగ్దానము చేయుచు ప్రెసిడెంటు రూజవెల్టు ఫిలిప్పైను ప్రజలకు ఒక సందేశమంపెను అమెరికా సం॥ రాష్ట్రముల అండబలము అర్థబలము ఈ వాగ్దానమునకు అండగా నున్నదని ప్రెసిడెంటు రూజవెల్టు తెలియజేసెను.

జపాను విమానములు రెండుసారి మనిలాపై బాంబులువేసినవార్త తెలియగానే ప్రెసిడెంటు రూజవెల్టు ఈ సందేశము పంపెను

సందేశము ఈ క్రింద విధముగా నున్నది:—

యీ దేశముపై దండెత్తివచ్చిన జపానువారి యొక్క ధైర్యసాహసములతో పెనుగొని మన్నారను వార్తను అమెరికా ప్రజ లందరు ముక్తకంఠముతో ప్రశంసించుచున్నారు. అమెరికా సం॥ రాష్ట్ర అధ్యక్షుడనగు నేను ఈపవిత్ర సమయమున మన ప్రజాందరిపక్షమునను కూర్చుండుచున్నాను యుద్ధాసక్తులకు జనుసైనికాధికారులను సంపూర్ణముగా ఓడియుటకు అమెరికా, బ్రిటిషుసామ్రాజ్యము, నెదర్లెండ్సు ఈస్టిండీసు, చీనా రిపబ్లిక్కుల ప్రజ కరణము గట్టుకొనియున్నారు

ఈ ప్రస్తుత పసిఫిక్ యుద్ధములో ఫిలిప్పైను దీవులు యందలి దేశభక్తులకు అమెరికనులు చేయవలసినపని చాలముఖ్యమైనది. ఈపనిని వారు అమానవమగు ధైర్యపరాక్రమములను వారు నిర్వర్తించుచున్నారు. వారిపక్షమగా నిలించుచున్న పోరాటమును అమెరికా సం॥ రా॥ అధ్యక్షుడనగు నేను అత్యంతము ప్రశంసించుచున్నాను. నేను ఫిలిప్పైను ప్రజలు చేయుచున్నదానిని, ఇకముందు వారి చేయగలదానిని అమెరికా సం॥ రా॥ ప్రజలెప్పుడును మరచిపోరు. ఫిలిప్పైను దీవుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యముల రక్షించెదమని యిందు మూలకముగా నేను వాగ్దానము చేయుచున్నాను. అమెరికా సం॥రా॥ అంగబలము అర్థబలము నా వాగ్దానమునకు అండగా నున్నవి. మీ విధ్యుక్తమేమో చెప్పవలసినదంతయు నేనుగాని, అమెరికా ప్రజలుగాని కాదు శత్రు నిర్మూలన శౌర్యమునందు గుణసుందరము తత్పరులుమై యున్నాము. ఫిలిప్పైను దీవులలో ప్రతివాడు, ప్రతిపురుషుడు,

చాలు తెలుసుకోడానికి విద్యావిధానం కోర్పడాలి. ఇపుడు మన విద్యార్థులు ఎం. ఏ. లు విదేశభాషలో ఉపన్యాసాలిస్తుండడం తీర్చుకొని, స్వయంగా ఆలోచించుకొనే శక్తికోల్పోయినారు. చదువుకొనుగాయినను పన్న నిర్మలమయ మేధస్సు నాశనమగుచున్నది.

విదేశభాషలు ఆత్మప్రబోధకములు కావు యూరోపు విజ్ఞానవిధానికి మాతృత్వానికి ఎంతో భేదమగలదు. "ఒకస్టీమరులో 500 ఆత్మలు (సోల్సు) గలవు" అని ఇంగ్లీషుభాషలో వ్రాస్తారు. అందరిలోని ఆత్మఒకటే యని మనం నమ్ముతూవుంటే, మనిషిలోఆత్మ వుందని వారంటారు అందరిలోని ఆత్మఒకటే యని గుర్తించడమే విద్యయొక్క ప్రధానలక్షణం. అది గుర్తించి ఘడే దేవాలయంలో హరిజనులను ప్రవేశపచేయుగలం. హిందూ-ముస్లిము సఖ్యతకూడ అదే మూలం. భాషైక్యతకన్న భావైక్యతగూడ సఖ్యతకు ఎక్కువతోడ్పడును

హిందీ-ఉర్దూ వివాదం అంత చిక్కయినది కాదు. మాత అనుమాటకు, మా అనుమాటకున్న వ్యత్యాసం ఎంతో యీరెండు భాషలకు అంతే. భాషలో కొన్ని సంస్కృతమాట లెక్కువున్న, పరభాషమాట లెక్కువున్నా ప్రమాదంలేదు. విద్యార్థు లివి వాడుటలో దిగరాదు. హిందూస్థానీ భాష రెండింటికి సమయిందని మహాత్ముడు దానిని సర్వగుణయుగల భోజనంవంటిదిగా నెంచి, దేశభాషగ నిర్ధారణ చేసెను.

విద్యావంతులలో నూటికి పదిమంది హిందీ నేర్చియున్నారని మీరు తెల్పుచున్నారు. మీ కృషి మెచ్చదగియున్నది," అని ఆచార్యభావేగారు తెలిపిరి.

రామశాస్త్రిగోయంకాగారు వందనము లర్పించుచు, ఆఖరు స్వాతంత్ర్యసమరమందు ప్రథమయోధుడు భావేగారివర్ధంతి లభించినందుకు మనమంతా ధన్యులమనిరి.

ఆర్. డి. మిశ్రగారు, పరీక్షలకార్యదర్శి వార్షికనివేదిక చదివిరి. 1922 సం॥నుండి హిందీపరీక్షను యీరాష్ట్రమునందు జరుపుచుటమనియు, యీ యేడు 14590 మంది ప్రాథమిక, 4'14 మధ్యమ 2307 రాష్ట్రభాష పరీక్షలకు హాజరయిరని తెలిపిరి ఇతరవరకు రాష్ట్రభాషలో డిగ్రీపొందినవారు 1866 కలరనియు, అందులో యీయేడు 178 మంది గలరనియు చెప్పిరి.

గుల్లుం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యరాయకమైనది.
ఈజాటి గొప్ప దివ్యౌషధము. అహ్మదాంజనం డిపో, బెజవాడ.

రాజా స్నో
సోపు-హారాయిలు-స్నో
రాజాస్నో అందమునిచ్చును; అ.10.
రాజాస్నో హారాయిలు, వెండ్రుకలను వెంచును;
రాజాస్నో కస్తూరిసోపు, ఆరోగ్యము, అందము నిచ్చును

కాంగ్రెసుకార్యసంఘసభ

సమాధానం కుదరకపోవుట

మూడురకాల అభిప్రాయాలు

బార్డోలీ, డిశెంబరు 28:—

భారత కాంగ్రెసు కార్యసంఘసభ లిక్కడ ఆరుగురోజులనుంచి జరుగుతున్నాయి. నేడు ఆరవరోజు. నేడుకూడా సభ్యులలో సమాధానం కుదరలేదు. సభ్యులలో మూడు రకాల అభిప్రాయాలున్నాయి.

(1) పూనాలో చేయబడిన తీర్మానం వంటి తీర్మానమును వల్లె చెయ్యాలి. యుద్ధముగిసేవరకు సెంటరులోను, రాష్ట్రాలలో మిశ్రమ జాతీయమంత్రివర్గాల నేర్పరుచుట

(2) భారతదేశం స్వతంత్రదేశమని బ్రిటనుకొరతనంవారంగీకరించినట్లయితే నాలే, ఫాసిస్టువక్షులవారి సిద్ధాంతాలను చేయుటకు భారతీయులు యుద్ధంలో దోరతనంవారికి సహాయంచేయుట.

(3) ఏయుద్ధంలోను భారతీయులు సహాయం చెయ్యకూడదనే గాంధిమహాత్ముని అహింసాసిద్ధాంతమునే అనుసరించుట.

కార్యసంఘసభలో సభ్యులు చాలా చిత్తతీర్మానాలు సుపాదించారు. వాటినిగురించి చర్చ జరిగింది. అని తెలిసిందిగాని వాటిలో ఒకదానిని ప్రకటించనందున అవి అంగీకరించబడనట్లు కనబడుతూవుంది.

యుద్ధంలో సహాయం చెయ్యకమా, అనగా దౌర్జన్యపద్ధతి నవలంబించడమా లేక సహాయం చెయ్యకపోవడమా అనగా అహింసాసిద్ధాంతమునే అనుసరించేదా అనే విషయానికే యిప్పుడు మళ్లీ ప్రాముఖ్యత కలిగినట్లు తెలిసింది. ఇప్పుడు యుద్ధం యిండియా సరిహద్దులను సమీపించడమును గురించి కూడా సభ్యులు ఆలోచిస్తూనే వున్నారు

రెండు చిత్తతీర్మానాలను గురించి చర్చ జరుగనుండుట

ఇప్పుడు రెండుముఖ్యులవారున్ను చెరిక చిత్తతీర్మానమును తయారుచేశారు. రేపటి సభలో వీటినిగురించి చర్చ జరుగనుంది. అని యిప్పుడు నిర్ధారణగా తెలిసింది.

ఈ వారాల మధ్యాహ్నం గాంధిమహాత్ముడు మౌనవ్రతమును ప్రారంభించాడు. రేపటి సభలో చర్చలో మహాత్ముడు కూడా పాలుగొంటాడు. (అ ప్రె)

శ్రీ, పరిపిల్లలతో సహా నందరు తమ విధ్యుక్తమును సెరవేర్చెదరుగాక! మేము మాదిధిని సెరవేర్చెదము.

ఫిలిప్పైనుల రక్షణ—నౌకాశాఖవారి ప్రకటన

వాషింగ్టను, డిసెంబరు 29:—

అమెరికా నౌకాశాఖవారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

అమెరికను పెసిఫిక్ నౌకాదళ మెచ్చటనున్నదో కనుగొను నుద్దేశ్యముతో జపాను ప్రభుత్వమువారు అనేక వదంతులు వ్యాపింపజేయుచున్నారు. ఈ వదంతులు ఫిలిప్పైను దీవుల కొరకై యుద్దేశింపబడినవి. జపానువారికి అమెరికావారు ముఖ్య సంగతులేమియు తెలుపరు కాని ఒక్క విషయము మాత్రము స్పష్టము చేయదలచుచున్నారు. నౌకాదళము రిశామిగాలేదు. జపానీస్ నౌకాదళములపై తీవ్రమగు పోటు గావించుటకు నౌకాదళములు యేర్పాటులు చేయుచున్నారు ఇందువలన ఫిలిప్పైదీవులకు బాగుగా సహాయము కలుగును.

STANDARD HEALTH
GREENFIELDS LIMITED
MANACAR KASHMIR
A treatise giving scientific information on Body-building, Development and other topics of vital importance.

అ. భా. మహిళాసభ

లలితకళా ప